

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

మాగుంట సుబ్బరామ రెడ్డి



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 205 • పేజీలు : 8 • గురువారం 18 ఏప్రిల్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati






# కళ్యాణం.. కమనీయం

- ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎస్
- పోజరైన మంత్రులు భట్టి, పొంగులేటి, పలువురు విఐపిలు
- కళ్యాణోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు
- నేడు స్వామివారి పట్టాభిషేక మహోత్సవం

## భద్రాద్రిలో వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

**భద్రాచలం,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** భద్రాద్రిలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. శ్రీరామ నవమి భద్రాచల క్షేత్రంలో బుధవారం సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. కళ్యాణోత్సవానికి భక్తుల బారీగా హాజరయ్యారు. భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండు వగా జరిగింది. శుభ మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ క్రతువు పూర్తయ్యింది. మిథులా స్టేడియంలోని

మిగతా 7లో



# రామరాజ్యం స్థాపిద్దాం

- భావితరాల కోసం చేసే ధర్మ యుద్ధమిది..
- వైసీపీ అవినీతి, రాక్షస పాలనను తరిమికొట్టాలి
- అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి
- ఓట్లు చీలకుండా ఉండేందుకే పొత్తులు పెట్టుకున్నాం..
- ప్రకృతి వనరులను దోచేసిన వైకాపా నేతలకు శిక్ష పడేలా చేస్తాం
- సీఎంపై గులకరాయి ఘటనలో వైసీపీ నీచమైన డ్రామాలు
- పెడన సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వెల్లడి



**పెడన,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** స్థానిక పెడన బస్టాండ్ సెంటర్లో జరిగిన ప్రజాగళం సభకు విచ్చే సిన అశేష జన వాహి ని ఉద్దేశించి మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నా యుడు ప్రసంగిస్తూ మేము చేసే ఈ యుద్ధం

మిగతా 7లో

# సీపీఎంపై రాజ్‌నాథ్‌సింగ్ ఫైర్..



**తిరువనంతపురం,ఏప్రిల్ 17 :** సీపీఎం పార్టీపై దేశ రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫైర్ అయ్యారు. కేరళలోని కాసరగాడ్‌లో బుధవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార సభ లో రాజ్ నాథ్‌సింగ్ మాట్లాడారు. సీపీఎం అధికారంలోకి వస్తే దేశంలోని న్యూక్లియర్ ఆయుధాల(అణు బాంబులు)ను ధ్వంసం చేస్తామని చెబుతోంది. పొరుగు దేశాలు

మిగతా 7లో

# భారీ వర్షాల ఎఫెక్ట్..

## భారత్-దుబాయ్ మధ్య 28 విమానాల రద్దు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 :** పశ్చిమాసియాలో ప్రధాన ఆర్థిక కేంద్రమైన దుబాయ్‌ను భారీ వర్షాలు ముంచెత్తాయి. మంగళవారం కురిసిన కుండపోత వర్షాలతో నగరం అల్లకల్లోలంగా మారింది. భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయంగా మారాయి. నివాస స్థలాలు,

మిగతా 7లో

# జాబిల్లిపై కాలుపెట్టే వరకు ప్రయత్నాలు



- తదుపరి పరిశోధనలు కొనసాగిస్తూనే ఉంటాం..
- ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ వెల్లడి

**అహ్మదాబాద్,ఏప్రిల్ 17 :** అందని ద్రాక్షగా ఉన్న చందమామ దక్షిణ ధ్రువంపైకి విజయవంతంగా ల్యాండర్‌ను దింపి అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది భారత్. ఈ ప్రయోగం గురించి తాజాగా దేశ

మిగతా 7లో

# దూకుడు పెంచిన జనసేన

- పార్టీ అభ్యర్థులకు బీ ఫారాలు అందచేత
- అవినీతి సర్కార్‌ను కూలదోసేందుకు కష్టపడదాం
- అభ్యర్థులు గెలుపు లక్ష్యంగా పనిచేయాలి : పవన్



**అమరావతి,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** ఏపీలో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఏపీలో రాజకీయ వేడి పెరుగుతోంది. ఇప్పటికే అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారంలో మునిగి తేలుతున్నారు. నిత్యం జనాల్లోనే వారిని ప్రసన్నం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. తాజాగా జనసేన

మిగతా 7లో

# అయోధ్యలో అద్భుత ఘట్టం

# ఆవిష్కరణ..

- బాలరాముడి నుదిటిపై సూర్య తిలకం..
- బాల రాముడికి దివ్య అభిషేకం నిర్వహణ
- దేశవిదేశాల నుంచి పోటెత్తిన భక్తులు
- అంగరంగ వైభవంగా ఉత్సవాలు
- శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు
- ఇప్పటి వరకూ రామ్ మందిరాన్ని దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు



**అయోధ్య,ఏప్రిల్ 17 :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ఆలయంలో ఈసారి శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరిగిన తర్వాత తొలి నవమి ఇదే కావడంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. స్వామి దర్శనం కోసం

మిగతా 7లో



# బిజెపి విజయాన్ని ఆపలేరు

- ఈశాన్య రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్
- అగర్తల ప్రచారంలో ప్రధాని మోదీ

**అగర్తల,ఏప్రిల్ 17 :** లోక్‌సభ తొలి దశ ఎన్నికల ప్రచార గడువు ముగుస్తున్న వేళ కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఫైర్

మిగతా 7లో

# విపక్షాల మీదకు నెట్టడం దారుణం



- గులకరాయి డ్రామాలో బీసీ బిడ్డ బలి..
- గతంలో కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ బలి
- అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం..

**అమరావతి, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** సానుభూతి కోసం చేసిన గులకరాయి డ్రామాలో బీసీ బిడ్డను బలిచ్చేందుకు జగన్

మిగతా 7లో

# అమరావతి నమూనా గ్యాలరీ ధ్వంసం

- శంకుస్థాపన ప్రాంతాన్ని ధ్వంసం చేయడం దారుణం..
- రాజధాని శంకుస్థాపన ప్రదేశానికి సరైన రక్షణ ఏది..?
- అమరావతి ముఖచిత్రం,చారిత్రక ఘట్టాలు ధ్వంసం..
- గతంలో ఉద్దండరాయునిపాలెంలో రాజధాని శంకుస్థాపన



**అమరావతి,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** రాజధాని అమరావతి నమూనా గ్యాలరీని దుండగులు ధ్వంసం చేశారు. గతంలో ఉద్దండరాయుని పాలెంలో రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రదేశంలో నమూనా గ్యాలరీని ఏర్పాటు చేశారు. ఇది ధ్వంసమైనట్లు స్థానిక రైతులు

మిగతా 7లో

# బిజెపి 150 సీట్లకే పరిమితం



- అవినీతికి ఛాంపియన్ ప్రధాని మోదీ...
- ఎలక్టోరల్ బాండ్లే ఇందుకు నిదర్శనం
- ఘాటు విమర్శలు చేసిన రాహుల్ గాంధీ

**లక్నో, ఏప్రిల్ 17 :** లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

మిగతా 7లో

# నేడు నాలుగోదశ ఎన్నికలకు నోటిఫికేషన్

- నేటి నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ నోటిఫికేషన్
- 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- 26న నామినేషన్ల పరిశీలన..29న ఉపసంహరణ
- మే 13న నాలుగోదశలో పోలింగ్ నిర్వహణ






**అమరావతి,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):** దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు సమ యం ఆసన్నమైంది. మొత్తం 7 దశలలో దేశంలోని అన్ని లోక్‌సభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ నిర్వహించ డానికి ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 16న సీఈసీ

మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

# ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

## దేశ సమస్యలపై స్పష్టమైన హామీ ఏదీ ?

దేశంలో మళ్లీ తమదే అధికారం అని బిజెపి ఘంటాపథంగా చెబుతోంది. ఎన్‌డిఎ 400 సీట్లు సాధిస్తుందన్న ధీమాలో ఉంది. కాంగ్రెస్ తమకు పోటీ కాదని, ఇండియా కూటమికి ప్రజల అండలేదని ప్రచారం చేసు కుంటోంది. ఈ క్రమంలో బిజెపి పదేళ్ల పాలనను గీటురాయిగా తీసుకుంటే..అనేక విషయాలు చర్చించాల్సి ఉంటుంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తు న్నారు. నోట్ల రద్దు కారణంగా సామాన్యులు పడ్డ ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. నిరుద్యోగం చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి చిహ్నమా అన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్‌కు ఇదంతా నిదర్శనంగా చూడాలి. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. ఈ క్రమంలో బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో ఈ అంశాలేవీ చర్చించలేదు. సరికదా స్పృశించలేదు. దేశంలో రైతులు కీలకమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. దీంతో ఈ వర్గాన్ని ఆకట్టుకునేందుకు రెండు పార్టీలు ప్రయత్నించాయి. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో పాటు.. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను బలోపేతం చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరపెంచుతామని తెలిపింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. వ్యవసాయ ఫైనాన్స్‌పై శాశ్వత కమిషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చింది. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. కానీ రెండు పార్టీలు ఈ రంగంపై పెద్దగా విశ్లేషణ చేయడం లేదు. మహిళా సాధికారత సాధించే దిశగా గ్రామీణ మహిళలను లక్షాదికారులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. అలాగే మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని బీజేపీ మేనిఫెస్టోలో తెలిపింది.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేదింటి మహిళకు షరతులు లేకుండా ఏడాదికి లక్ష రూపాయిలు నేరుగా ఖాతాల్లో జమచేస్తామని తెలిపింది. 2025 నుంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు. ప్రతి జిల్లాలో కనీసం ఒక సావిత్రీబాయి ఫూలే హాస్టల్‌తో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని తెలిపింది. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం రూ. 25 లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తామిన కాంగ్రెస్ తెలిపింది. . ఇలాగే వెళితే దేశంలో సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వాళ్లు బతకడం కష్టం కాగలదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారేలా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 19న తొలివిడత పోలింగ్ జరగనుంది. ఏడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాలను సిద్ధం చేశాయి. ముందు ప్రజలను ఆకర్షించేందుకు మేనిఫెస్టోలతో అన్ని పార్టీలు సిద్దం అయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీలు తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. తమను గెలిపిస్తే ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ 'న్యాయ్ పత్ర్ ' పేరుతో బీజేపీ 'సంకల్ప్ పత్ర్' పేరుతో ఎన్నికల ప్రణాళికను విడుదల చేశాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్, బీజేపీ తమ తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. మోదీ గ్యారెంటీ క్యాప్షన్‌తో బీజేపీ సంకల్ప్ పత్ర్ విడుదల చేయగా.. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ న్యాయ పత్ర్‌ను రూపొందించింది. ఓ రకంగా చెప్పాలంటే రెండు పార్టీలు యువతను ఆకర్షించే ప్రయత్నం చేశాయి. ఎందుకంటే యువ ఓటర్ల సంఖ్య దేశంలో గణనీయంగా పెరిగింది. బీజేపీ తన మేనిఫెస్టోలో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపింది. కానీ పదేళ్ల పాలనా కాలంలో ఉద్యోగాల కల్పన అన్నది లేకుండా పోయింది. ప్రచారాడంబరం తప్ప ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడుతోంది. ఉన్నత చదువులు చదివినా కొలువులు కానరావడం లేదు. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని బిజెపి మరోమారు యువతను మోసం చేసే ప్రయత్నం చేసింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాల పరిమితిని పెంచుతామని కూడా పేర్కొంది. కానీ ప్రభుత్వ ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన హామీని ప్రకటించలేదు. అయితే ఇందుకు భిన్నంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి యువ న్యాయ్ కార్యక్రమం అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. డిప్లొమా, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 25 ఏళ్లలోపు యువకుల కోసం రైట్ టు అప్రెంటీస్‌షిప్ చట్టం తీసుకొస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామిన తెలిపింది. అధికారంలో ఉన్న బిజెపి మాత్రం ప్రభుత్వ ఖాళీల భర్తీకి ముందుకు రాలేదు. ఇకపోతే సీనియర్ సిటిజన్ల కోసం రెండు పార్టీలు తమ మేనిఫెస్టోలో వివిధ హామీలు ఇచ్చాయి. 70 ఏళ్లు పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకం కింద వైద్య సేవలు అందిస్తామని తెలిపింది. తీర్థయాత్రలు చేపట్టే సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను కఠినంగా అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులకు జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కింద పెన్షన్‌ను వెయ్యి రూపాయిలకు పెంచుతామని చెప్పింది. సీనియర్ సిటిజన్లకు ప్రజా రవాణాలో ప్రయాణ రాయితీలను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. రెండు పార్టీలు అన్నివర్గాలను ఆకట్టుకునే విధంగా తమ మేనిఫెస్టోలో పథకాలను పొందుపర్చాయి.

## కనుమరుగు అవుతున్న చారిత్రక కట్టడాలు




అంతర్జాతీయ చారిత్రిక కట్టడాల దినోత్సవం (ప్రపంచ వారసత్వ దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు 'భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ', 'రాష్ట్ర పురావస్తు శాఖ'లకు బాధ్యతలు అప్పగించ బడ్డాయి. అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకుల లో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. శ్రీముఖునికి చెందిన నాణాలను, ధర్మపురి వాస్తవ్యుడైన చారిత్రక పరిశోధకుడు కీర్తిశేషులు సంగనభట్ల నరహరిశర్మ కనుగొన్నాక, శాతవాహన వంశానికి మూల పురుషుడు అనదగిన శ్రీముఖుడు, కోటిలింగాల రాజధానిగా చేసుకొని పరిపాలించాడని రుజువైనాక, చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మతమై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషా యిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్ని కి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీ యకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలో మీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిఙ్నాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించబడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్ధికి చెందిన హుస్సే నియా వాగు - చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన దూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై దూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం తరలించారు. కోటిలింగాల ధూళికట్ట మరియు మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరి రక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్ధాంతరంగా మళ్లించబడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధ స్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియక పోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించరాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధ వ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా... మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మ ఘోష వినిపిస్తుంటే, భారతీయ పురాతత్వ విభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడం కాదు గొప్పలు నిలబెట్టుకోవడమే గొప్పతనం.

**రామ కిష్టయ్య సంగన భట్ల**

## కలం కదిలిస్తూ గళం వినిపించిన మహారథి



సంపన్న కుటుంబంలో జన్మించారు. ఆర్థిక దుస్థితికి లోనయ్యారు. తెలంగాణాకు వలస పోయారు. బంజరు భూముల్లో వ్యవసాయం చేశారు. తోబుట్టువులకు వివాహాలు జరిపించారు. సాహిత్యంపై వున్న మక్కువతో పాత్రికేయరంగంలోకి అడుగు పెట్టారు. 'క్విట్ ఇండియా' అంటూ గోడల మీద రాశారు. రజాకార్ల వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. పోలీసుల దృష్టిలో పడ్డారు. మద్రాసు పారిపోయారు. చిత్రరంగంలో కాలు మోపారు. అంచెలంచెలుగా ఎదిగారు. ఒక సినిమాకు రచన చేయటం కోసం నాలుగు సినిమాలను తిరస్కరించారు మహారథి.మహారథి పూర్తి పేరు త్రిపురనేని బాల గంగాధరరావు. వీరు 1930 ఏప్రిల్ 20న జన్మించారు. కృష్ణా జిల్లా, గుడివాడ తాలూకా, పసుమర్రు గ్రామం వీరి జన్మస్థలం. తల్లి పుణ్యవతి, తండ్రి సత్యనారాయణ. జమీందారీ కుటుంబాన్ని తలపించే సంపన్న కుటుంబం. ప్రాథమిక విద్య పసుమర్రులోనే పూర్తి చేశారు. బాల్యం నుంచి సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువ. భారత, భాగవత, రామాయణ, అష్టాదశ పురాణాలను ఔపోసన పట్టారు. అక్కడితో ఆగకుండా కలం పట్టి 'ఖాదర్' అనే కలం పేరుతో గేయాలు, పద్యాలు రాసేవారు. తండ్రి హఠాత్తుగా మరణించటంతో చదువుకు స్వస్తి చెప్పక తప్పలేదు. 14వ ఏట, మూటా, ముల్లె సర్దుకుని నిజామాబాదు జిల్లా, ధర్మారంకు మకాం మార్చారు. అక్కడ బంజరు భూముల్ని ఆక్రమించుకుని వ్యవసాయం ప్రారంభించారు. అయిదేళ్లకు పైగా వ్యవసాయం చేస్తూ తోబుట్టువులకు వివాహాలు జరిపించారు. 1947లో హైదరాబాదుకు వచ్చి వాటర్ వర్క్స్ డిపార్టుమెంటులో గుమాస్తాగా చేరారు. కొద్ది రోజుల తర్వాత 'దక్కన్ రేడియో'లో అనౌన్సర్‌గా కొనసాగారు. రాత్రిళ్ళు 'జమీన్ రైతు' పత్రికలో పనిచేసేవారు. సాహిత్యం పట్ల మక్కువ, విప్లవభావాలు కలిగిన వ్యక్తి కావటం వల్ల 'క్విట్ ఇండియా' నినాదాలు గోడలపైన రాసేవారు. తీరిక సమయాల్లో కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. రజాకార్లకు వ్యతిరేకంగా వ్యవహరించటంతో పోలీసుల జాబితాలోకి ఎక్కారు. మళ్ళీ మూటా, ముల్లె సర్దుకుని మద్రాసు చెక్కేశారు. మూడేళ్ళు అజ్ఞాతంలో గడిపారు. ఆ తర్వాత విజయవాడకు వచ్చారు. సర్వోదయ ప్రెస్సులో కొంతకాలం పనిచేశారు. వారి బంధువు త్రిపురనేని గోపీచంద్ 'పాలేరు' అనే సినిమా నిర్మిస్తుంటే, దానికి ప్రొడక్షన్ మేనేజరుగా పని చేశారు. ఆ సినిమా మధ్యలోనే ఆగిపోవటం, మహారథి హైదరాబాదుకు వచ్చి మళ్ళీ ఆకాశవాణిలో చేరటం జరిగాయి. అక్కడ స్థిరపడే అవకాశాలు కన్పించాయి. నీలం సంజీవ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు రేడియో వ్యాఖ్యానం వినిపించింది మహారథియే.ఆ ఉద్యోగం రుచించక మళ్ళీ మద్రాసు వెళ్ళారు. యన్.టి.ఆర్.తో పరి చయం కావటం, 'మనదేశం' చిత్రానికి కెమేరామెన్‌గా రంగప్రవేశం చేయటం జరిగాయి. అనువాద రచయితగా అవకాశం వచ్చింది. 'నావ గంగ సేమై' అనే తమిళ చిత్రాన్ని 'యోధాను యోధులు' చిత్రం గా రూపొందిస్తుంటే దానికి అనువాద రచయితగా పనిచేశారు. 'సతీ అరుంధతి' అనే చిత్రానికి సంభాషణలు రాసే అవకాశం అంది వచ్చింది. దానికి మాటలు రాస్తున్న సమయంలోనే నిర్మాత డూండీ నిర్మించే 'బందిపోటు' చిత్రానికి స్క్రిప్టు అందించే అపూర్వ అవకాశం వచ్చింది. రెండే రెండు రోజుల్లో ఆ చిత్రానికి స్క్రిప్టు అందించి మహారథి రికార్డు సృష్టించారు. సతీ అరుంధతి సినిమా కన్నా బందిపోటు చిత్రం ముందుగా విడుదలై మహారథి ప్రతిభా పాటవాలను చిత్రరంగానికి తెలియజేసింది. ఆ తర్వాత 'కంచుకోట', 'రణభేరి', 'పెత్తందార్లు', 'దేశోద్ధారకులు', 'పాడిపంటలు', 'దేవుడు చేసిన మనుషులు', 'సింహాసనం' లాంటి గుర్తింపు పొందిన చిత్రాలకు రచనలు అందించారు. దీర్ఘకాలంగా ప్రేక్షకుల్ని ఊరించి, ఉసూరుమనిపించిం ది అల్లూరి సీతారామరాజు పాత్ర. దాన్ని నిర్మించటానికి యన్.టి. ఆర్. కూడా ప్రయత్నించి విఫలమయ్యారు. అలాంటి చిత్రాన్ని నిర్మించటానికి హీరో కృష్ణ ముందుకు వచ్చి, ఆ చిత్రానికి స్క్రిప్టు అందించే బాధ్యతను మహారథికి కట్టబెట్టారు. ఆ సినిమా రచన కోసం ఆయన అవస్థలు పడటమే కాక, నిష్ఠగా కూడా పనిచేశారు. చింతపల్లి అడవుల్లో వుంటూ, తెల్లవారుజామునే లేచి నదీ స్నానం చేసి, కలం పట్టుకునేవారట. ఆ సినిమాకు పని చేస్తున్న కాలంలో మహారథికి పలు చిత్రాల్లో రచన చేయటానికి అవకాశాలు వచ్చా యట. వాటిని వదులుకొని సీతారామరాజు చిత్రం పూర్తి చేశారు. "ఈ మట్టిలో మట్టినై, నీటిలో నీటినై, నా ప్రజల ఊపిరిలో ఊపిరినై, నా జాతి జనులు పాడుకునే సమర గీతాన్నై, సామ్రాజ్యవాద శక్తుల్ని గెలుస్తాను, స్వతంత్ర జయభారత కేతనంగా నిలుస్తాను" అనే డైలాగులు ప్రేక్షకుల నరనరాల్లోను నాటుకు పోయాయి. అల్లూరి సీతారామరాజు పాత్రధారి హీరో కృష్ణ వెంట రచయిత మహారథి పలికించిన డైలాగులు ఇవి.రాశి కన్నా వాసికి ప్రాధాన్యత ఇవ్వటం మహారథి అభీష్టం. అందుకే 40 ఏళ్ల సినిమా జీవితంలో 52 సిని మాలకు మాత్రమే రచనలు అందించారు. రచయితగా, అనువాద రచయితగానే సరిపెట్టుకోకుండా డబ్బింగ్ ఆర్టిస్ట్ గా కూడా పని చేసి, శివాజీ గణేశన్ నటించిన రెండు చిత్రాలకు డబ్బింగ్ చెప్పి ప్రేక్షకుల్ని మెప్పించారు. మరెందరికో డబ్బింగ్ చెప్పటానికి ఆయన వెనుకాడలేదు. స్క్రీన్ ప్లే రాయటంలో వారికున్న పట్టు మరొకరికి లేదని చిత్ర పరిశ్రమలో ప్రతీతి. అనేక భాషా చిత్రాలను పరిశీలించి, పరిశోధించి స్క్రీన్ ప్లే పద్ధతులు గమనించి కలం కదిలించేవారు. "మంచిని పెంచాలి" అనే చిత్రంతో మహారథి దర్శకునిగా కొత్త అవ తారమెత్తారు. అయితే, ఆ సినిమా పరాజయం మూట కట్టుకో వటంతో ఆ తర్వాత ఆ మార్గానికి మళ్ళీ వెళ్ళలేదు. యుక్త వయసు లో అబ్బిన రాజకీయం 1977 నాటికి ఆయన్ని ప్రత్యక్ష రాజ కీయా ల్లోకి దించింది.అయినా కూడా రాజకీయాలకు దూరంగా జరగలేదు. 2005లో "త్రిలింగ ప్రజా ప్రగతి" పేరుతో ఒక పార్టీని స్థాపించారు. దానికి గుర్తింపు రాక ముందే కాలగర్భంలో కలిసిపోయింది. ఏ వ్యక్తి రాయ నటు వంటి లేఖ ఒకటి 2011 మార్చిలో రాసి భద్రపరచారట. తను తుది శ్వాస వదిలాకే, ఆ ఉత్తరాన్ని చదవమని కుటుంబ సభ్యు లకు చెప్పారట. "తన భౌతికకాయాన్ని గాజుపెట్టెలో పెట్టవద్దని, మూడు రోజులు పోయిన తరువాత దహన సంస్కారాలు జరపవ ద్దని, మం చి తిథి సమయంలో ఆ పని చేయా"లని ఆ లేఖలో రాసిన మహారథి 2011 డిసెంబరు 23న ఈ లోకాన్ని వదిలారు.

**దాసరి ఆళ్వారస్వామి**

# తల వంచని వీరుడు..

## అలుపెరుగని యోధుడు తాంతియా



తాంతియా తోపే గా ప్రసిద్ధి చెందిన మరాఠా నాయకుడు రామచంద్ర పాండురంగ తోపే ధైర్యవంతుడైన స్వాతంత్ర్య సమర యోధుడు.తాంతియా తోపే ప్రథమ భారత స్వాతంత్ర్య సమరం 1857 భారత తిరుగు బాటులో ప్రముఖ పాత్ర వహించాడు. అధికారిక సైనిక శిక్షణ లేనప్పటికీ, తాంతియా టోపే అత్యు త్తమ, అత్యంత ప్రతిభావవంతమైన తిరుగు బాటుకు జనరల్‌గా వ్యవహరించాడు. తాంతియా అంటే కమాండింగ్ అధికారి అని అర్థం. పేరుతో తోపేగా పెనవేసుకు పోయింది. తాంతియా తోపే (16 ఫిబ్రవరి 1814- 18 ఏప్రిల్ 1859) అసలు పేరు రామచంద్ర పాండిరంగ తోపే.. రామచంద్ర పాండిరంగ యావల్క ర్‌గా మరాఠీ దేశస్థ బ్రాహ్మణ కుటుంబంలో నాసిక్ సమీపంలోని యోలా పట్టణంలో జన్మించాడు. పాండు రంగరావు తోపే, రుఖ్మా బాయి దంపతులకు ఏకైక కుమారుడు. మరాఠా సమాఖ్య మాజీ పేష్వా (పాలకుడు) బాజీ రావు, ఆయన దత్తపుత్రుడు నానా సాహెబ్ తిరుగుబాటులో కీలక పాత్ర పోషించారు. 1851లో లార్డ్ డల్హౌసీ నానా సాహిబ్‌కు ఆయన తండ్రి పెన్షన్‌ను రద్దు చేయడంతో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తాంతియా మొదటి పోరాటం ప్రారంభించాడు. మే 1857లో నానా సాహిబ్ అధికారాన్ని స్థాపించాడు. గ్వాలియర్‌ను ఆక్రమించడానికి రాణి లక్ష్మీ బాయితో చేరడానికి కల్పికి మారాడు. కాన్పూర్‌ను ఆంగ్లేయుల నుండి హస్తగతం చేసుకున్న తర్వాత ఝాన్సీ రాణి లక్ష్మీభాయితో చేతులు కలిపాడు. ఆమెతో కలిసి గ్వాలియర్ నగరాన్ని స్వాధీనం చేసుకున్నాడు. గ్వాలియర్ దళం మద్దతుతో నానా సాహిబ్‌ను పీష్వాగా ప్రకటించాడు. తన స్థానాన్ని సుస్థిరం చేసుకునే ముందు అతను హ్యూ హెన్రీ రోస్, 1వ బారన్ స్ట్రాత్‌నైర్న్ చేతిలో ఓడిపోయాడు. అయితే యుద్ధంలో రాణి లక్ష్మీ బాయి మరణించింది. తర్వాత బ్రిటిష్ వారు గ్వాలియర్ లో తమ పాలనను విస్తరించారు. యుద్ధంలో ఓటమి బ్రిటీష్ వారితో పోరాడటానికి భారీ శక్తిని సృష్టించడానికి దారితీసింది. తోపే భారతదేశంలోని అనేక కోటలను స్వాధీనం చేసుకోవడంలో విజయం సాధించాడు. కల్పిలో ఆయుధాల తయారీ కేంద్రాన్ని స్థాపించాడు. గ్వాలియర్ యుద్ధంలో ఓడిపోయిన తర్వాత నర్మదా ప్రాంతాలలో, ఖాందేష్, రాజస్థాన్‌లలో విజయ వంతమైన గెరిల్లా పోరాటాన్ని ప్రారంభించాడు. బ్రిటీష్ వారికి వనరుల కొరత ఉందని తెలుసు కున్న అతను దానిని సద్వినియోగం చేసుకుని, తన విప్లవ కార్యకలాపాల్లో పాలు పంచుకుంటూ మొత్తం 150 యుద్ధాలు చేశాడు. బ్రిటిష్ వారు పరోన్ అడవిలోని తన శిబిరంలో నిద్రిస్తున్నప్పుడు తోపేకు నమ్మకమైన స్నేహితుడు నార్వార్ చీఫ్ మాన్ సింగ్ చేసిన ద్రోహం వల్ల పట్టుబడి, శివపురికి తీసుకెళ్ల బడ్డాడు. ఏప్రిల్ 18, 1859న ఉరిశిక్ష విధించబడగా, తోపే తనపై వచ్చిన ఆరోపణలను అంగీకరిం చాడు. తోపే జ్ఞాపకార్థం మధ్య ప్రదేశ్‌లోని శివపురి పట్టణంలో ఆయనను ఉరితీసిన ప్రదేశంలో తాంతియా తోపే విగ్రహం ఉంది.

### ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కోదండరామస్వామి

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

**22న శ్రీ సీతారాముల కళ్యాణం**

**తిరుమల, ఏప్రిల్ 17, ఆంధ్రపత్రిక :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో బుధవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 10.30 నుండి 11 గంటల మధ్య మిథున లగ్నంలో పాంచరాత్ర ఆగమ శాస్త్రబద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జేఈఓ వీరబ్రహ్మం మాట్లాడుతూ, ధ్వజారోహణంతో వైభవంగా రాములవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్టు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రధానంగా ఏప్రిల్ 20న హనుమంత వాహనం, ఈ నెల 22న కల్యాణోత్సవం, 23న రథోత్సవం, 25న చక్రస్నానం జరుగుతా యన్నారు. ఈ నెల 22న సాయంత్రం 6:30 నుండి రాత్రి 8:30 గంటల వరకు శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని కల్యాణానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు చేపడతామన్నారు. కంకణబట్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా



తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మీలనం నిర్వహించామన్నారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెప్పారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్టు వివరించారు. ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ నాగేశ్వర రావు, ఎస్ ఈ జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డెప్యూటీ ఇఓ నటేష్ బాబు, విజిఓ బాలి రెడ్డి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



### రాములవారి కల్యాణోత్సవం

## ఏర్పాట్లు పరిశీలన



**తిరుమల, ఏప్రిల్ 17, ఆంధ్రపత్రిక :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవా ల్లో భాగంగా ఈ నెల 22న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణో త్సవం రోజున భక్తుల కోసం చేపట్టా ల్సిన ఏర్పాట్లను టీటీడీ జెఇఓ వీర బ్రహ్మం, వైఎస్సార్ జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ కలిసి బుధవారం పరిశీలించారు. కల్యాణ వేదిక వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్యాలరీల్లో భక్తులకు కల్పించాల్సిన వసతులు ఇతర ఏర్పాట్లపై జిల్లా అధికారులతో చర్చించారు. కడప జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పటిష్ట బందోబస్తు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా, వాహనాల పార్కింగ్, భక్తుల అవసరాలకు తగినన్ని ఆర్ టిసి బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కళ్యాణ వేదిక వద్ద బారికేడ్లు, అన్న ప్రసాదము కౌంటర్లు, లైటింగ్, వైద్యశిబిరాలు, మరుగుదొడ్లు, అదనపు పారిశుద్ధ్య సిబ్బంది తదితర అంశాలపై సమీక్షించారు. అంతకుముందు ఒంటిమిట్ట ఆలయం వద్దగల పరిపాలన భవనంలో జెఇఓ టీటీడీ, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కడప జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అదనపు ఎస్పీ వెంకటరాముడు, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఇ(ఎలక్ట్రికల్స్) వెంకటేశ్వర్లు, విజిఓ బాలిరెడ్డి, డెప్యూటీ ఇఓలు నటేష్ బాబు, రాజేంద్ర ఇతర అధికారులు ఉన్నారు.

### శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో..

## భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాలు

**నిరంతరాయంగా మజ్జిగ, తాగునీరు**

**తిరుమల, ఏప్రిల్ 17, ఆంధ్రపత్రిక :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవా లకు విశేషంగా విచ్చేసే వేలాది మంది భక్తులకు నిరంతరాయంగా రుచికరమైన అన్నప్రసాదాలను టీటీడీ అందిస్తోంది. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు నిరంతరాయంగా తాగునీరు, మజ్జిగ అందిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో ఎండ వేడిమి నుండి భక్తులకు ఇబ్బంది లేకుండా జర్మన్ షెడ్లు, కూలర్లు ఏర్పాటు చేశారు. ఇందులో ప్రతి రోజు ఉదయం 7 గంటలకు అల్పాహారం, ఉదయం 10.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు మరల సాయంత్రం 6.30 నుండి రాత్రి 7 గంటల వరకు రుచికరమైన అన్నం, సాంబరు, రసం, మజ్జిగ, పచ్చడి, కర్రీ, బెల్లం పొంగలి అందిస్తారు ఇందుకోసం దాదాపు 50 మంది టీటీడీ అన్నప్రసాదం విభాగం సిబ్బంది పనిచేస్తున్నారు.

### సీతారామ కళ్యాణ మహెూత్సవ వేడుకల్లో పాల్గొన్న

## ఎమ్మెల్యే సతీమణి వసుంధర దేవి



**హిందూపురం, ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** పట్టణంలోని సూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతా రామ కళ్యాణ మహెూత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సీతారామ కళ్యాణ మహెూత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, కుటుంబ సభ్యులు లోకేశ్వరి, శ్రీనివాసులు మొదటగా ఆలయ ప్రాంగణంలో చెక్కబడుతున్న నలభై అడుగుల ఏకశిలా ఆంజనేయస్వామి విగ్రహాన్ని సందర్శించారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందమూరి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రజలతో పాటు హిందూపురం నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, నెట్టప్ప, రాయల్ గోపాల్, వైసీ చంద్రశేఖర్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీరామనవమి సందర్భంగా

## పానకం, పెసర బ్యాళ్ళు పంపిణీ



**హిందూపురం, ఏప్రిల్ 17(ఆంధ్ర పత్రిక) :** శ్రీరామనవమి పండుగ శుభ సందర్భంగా వైస్సార్సీపీ నాయకురాలు దీపికా వేణు రెడ్డి సేవా స్ఫూర్తితో మునిసిపల్ పరిధిలోని 13వ వార్డు ఎస్.సడ్లపల్లి బస్టాండ్ వద్ద ప్రజలకు పెద్ద ఎత్తున పానకం, పెసరబ్యాళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు శబరీష్ రెడ్డి, బాబు రెడ్డి, ప్రణయ్ రెడ్డి, ఇంద్ర శేఖర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, తిమ్మా రెడ్డి, కురుబ సాయి, సాగర మారుతీ, పెయింటర్ రామాంజి, సూరి బాబు, విప్రో మారుతీ, రాజప్ప, హరికృష్ణ రెడ్డి, కొత్తింటి వెంకటేష్, అశ్వర్థ రెడ్డి, రామయ్య, శివయ్య, కదిరేపల్లి శివా రెడ్డి, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గరిడి ఆంజనేయస్వామి దేవాలయంలో

## శ్రీరామనవమి వేడుకలు



**హిందూపురం, ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక) :** పట్టణంలో సాధుశెట్టి సంఘం ఆధ్వర్యంలో బుధవారం కంచి కామాక్షి గరిడి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తాదుల సమక్షంలో ఆలయ ప్రధాన అర్చకుడు కమలా కాంత్ వేదమం త్రాలతో మూల విరాట్ ఆంజనేయ స్వామి విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదేవిధంగా ఉత్సవ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలకు వివిధ రకాల పూలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నామస్మరణంతో స్వామివారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయం ముందు పెసర బేడలు , పానకం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జేఈ వెంకటస్వామి, జెసి శ్రీధర్, జెవిఎస్ వేణుగోపాల్, భాస్కర్, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**నందవరం, ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** శ్రీరామనవమి వేడుకలు నందవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీరామని దేవాలయాలు భక్తులతో కిటికీటలాడాయి. మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఆంజనేయస్వామి దేవాలయము నందు రథోత్సవాన్ని నిర్వహించారు. రథోత్సవంలో టిడిపి నాయ కులు మాధవరావు దేశాయ్, ముగితి ఈరన్న గౌడ్ తదితరుల పాల్గొన్నారు. వందలాది మంది భక్తుల, రాజకీయ నాయకుల సమక్షంలో రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అదేవిధంగా కనకవీడు గ్రామం నందు వైసీపీ నాయకులు కె .ఆర్ లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి.

## కార్మికులకు జీతం ఇవ్వని ఫ్యాక్టరీ కాంట్రాక్టర్



**బంగారుపాళ్యం-ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని మొగిలి గ్రామ సమీపంలోని శ్రీని ఫుడ్ పార్క్ పరిధిలో ప్రైవేట్ యాజమాన్యంలో సువేరా ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నారు. ఇందులో సుమారు 100 మందికి పైగా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.మొగిలి గ్రామానికి చెందిన ఓ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో వీరు ఒప్పంద కార్మికులుగా పనిచేస్తున్నారు.వీరికి రోజువారి కూలీగా పని సామర్థ్యాలను బట్టి ఒక్కొక్కరికి రూపాయలు 400 నుంచి 550 వరకు చెల్లించే ప్రాతిపదికన తీసుకోవ డం జరిగింది.గడచిన రెండు నెలలుగా కాంట్రాక్టర్ వీరికి జీతాలు ఇవ్వడం లేదని జీతాల కోసం కార్మికులు ప్రశ్నిస్తే యాజమాన్యం ఇవ్వలేదు వారు ఇస్తే మీకు చెల్లిస్తామని ఇష్టం ఉంటే పని చేయండి లేకుంటే మానేయండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని రెండు నెలలుగా వేతనాలు అందక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ రోజు కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితులు వచ్చాయని పలువురు కార్మికులు వాపోతున్నారు. ఇకనైనా కార్మిక శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.

## శ్రీ సీతారాముల కల్యాణం కోసం తలంబ్రాలు తయారీ



**తిరుమల, ఏప్రిల్ 17, ఆంధ్రపత్రిక :** శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 22న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం ఆలయంలో బుధవారం తలంబ్రాల ప్యాకింగ్‌ను జెఇఓ వీరబ్రహ్మం పరిశీలించారు. ఈ సందర్భంగా జెఇఓ మాట్లాడుతూ శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 22న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న ముత్యాల తలంబ్రాల ప్యాకింగ్ కార్యక్రమం శ్రీవారి సేవకులతో ప్రారంభించినట్లు తెలిపారు. ముందుగా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా కల్యాణవేదిక వద్ద గల పిఏసి వద్దకు తీసుకొచ్చారన్నారు. శ్రీ సీతా రామ కళ్యాణం కోసం తలంబ్రాల తయారీకి అవసరమయ్యే పసుపు వినియోగించేందుకు ఏప్రిల్ 13న పుసుపు దంచే కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇక్కడి హాలులో బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. తలంబ్రాలతో పాటు ముత్యం, కంకణం ఉంచి ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. కడప, అన్నమయ్య జిల్లాలతో పాటు కర్నూలు, రాజమండ్రి నుండే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో సేవలందించేందుకు శ్రీవారి సేవకులు వచ్చినట్లు ఆయన తెలిపారు. దాదాపు 300 మంది శ్రీవారి సేవకులు 1.20 లక్షల తలంబ్రాల ప్యాకెట్లను తయారు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, విజిఓ బాలిరెడ్డి, డెప్యూటీ ఇఓలు ప్రశాంతి, హరికృష్ణ, గుణ భూషణ్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన

## చంద్రగిరి శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాలు



**తిరుమల, ఏప్రిల్ 17, ఆంధ్రపత్రిక :** చంద్రగిరి శ్రీకోదండ రామస్వామి ఆలయంలో బుధవారం ఉదయం ధ్వజా రోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సకలదేవతలను బ్రహ్మోత్స వాలకు ఆహ్వానిస్తూ ఉదయం 9.05 నుండి 10 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం ఘట్టాన్ని నిర్వహించారు. ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, భక్తుల రామనామస్మరణ మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కంకణభట్టార్ శ్రీ శ్రీనివాస భట్టార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరిబాబు, భక్తులు పాల్గొన్నారు.

### శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారికి

## వైభవంగా స్నపన తిరుమంజనం



**తిరుమల, ఏప్రిల్ 17, ఆంధ్రపత్రిక :** తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం శ్రీరామనవమి ఆస్థానాన్ని పురస్కరించుకొని శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ మరియు అర్చన నిర్వహించారు. అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభందములోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేద పఠనంతో శ్రీవారి ఆలయం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, ఇఓ ఏవి ధర్మా రెడ్డి దంపతులు, ఆలయ డెప్యూటీ ఇఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా బైకు ర్యాలీ



**పామిడి, ఏప్రిల్ 17, ఆంధ్ర పత్రిక:** శ్రీరామ నవమి సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి హిందువులు రామ భక్తులు పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం లో పూజలు చేసుకుని యువకులు పామిడి పట్టణంలో పురవీధుల నుండి జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకొని పట్టణ మంతా ర్యాలీ నిర్వహించి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర సమావేశం నిర్వహించారు అనంతరం భారతదేశ చరిత్ర ఇవినీ ఎరుగని రీతిలో రామ మందిరం నిర్మించారు ఉండాలని ఉద్దేశంతోనే రామ నామం జపించాలన్నారు. రాములు మాట ఒకే బాట ఒకే భార్య ఒకే నినాదం అనే ముందుకెళ్తే మన బతుకులు కూడా బాగుపడడం ఖాయమని రామభక్తులు హిందువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మణికంఠని పరామర్శించిన నారాయణ



**పామిడి, ఏప్రిల్ 17 ఆంధ్ర పత్రిక:** గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో గుమ్మనూరు జయరాం విషం తెలుసుకొని తమ్ముడు నారాయణస్వామిని మణికంఠ ఇంటికి వెళ్లి పరామర్శించాలని అందులో భాగంగానే మణికంఠ స్వగృహానికి వెళ్లి నారాయణ మాట్లాడుతూ సంపూర్ణంగా బయటకు రావాలని భగవంతుని కోరుకుంటానని తెలియజేశారు వాసగిరి మణికంఠ మాట్లాడుతూ అతి త్వరలోనే ఎన్డీఏ అభ్యర్థి కోసం నియోజకవర్గంలో గడపగడప తిరిగి విజయం కోసం హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ అభ్యర్థి ఆధ్వర్యంలో భారీ చేరికలు



**పామిడి, ఏప్రిల్ 17, ఆంధ్ర పత్రిక:** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గుంతకల్లు గుమ్మలూరు జయరాం ఆధ్వర్యంలో వర్గంలో భారీ చేరికలు మొదలయ్యాయి టికెట్ కేటాయించినప్పటి నుండి పలు వార్డులలో ఏకంగా గుమ్మలూరు జయరాం కే కార్యకర్తలు ఫోన్ చేసి మేము మీ కోసం పని చేస్తాం రండి అని పిలిపించుకొని పార్టీ కండువాలు కప్పుకుంటున్నారు. కప్పుకుంటున్నారు అందులో భాగంగానే బుధవారం శ్రీరామనవమి సందర్భంగా గుజిరి కాజా మాజీ కౌన్సిలర్ అశ్విన్ సమక్షంలో 23 వార్డుకు చెందిన 50 కుటుంబాలు వైసిపి వీడియో టిడిపిలోకి అనంతరం గుమ్మలూరు జయరాం మాట్లాడుతూ మీరు ఎవరికీ భయపడకండి మీ అండగా నేనుంటా ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఆదుకుని ముందుకు దూసుకెళ్తూ కూటమి అభ్యర్థులు గెలిపించడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయడానికి సిద్ధంగా వస్తున్నందుకు ఎందుకంటే గతంలో ఇంతమంది ఎన్నిసార్లు నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నాయి. ఈ ఒక్కసారి అవకాశం ఇస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అయితే బాగుంటుందన్నారు ఏమైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసపోకండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీకు చెప్పవలసిన పనిలేదు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా వారిదే విత్తనాలు మనలాంటి వారిని పక్కకు నెట్టేసి వారి పరిపాలనే సాగుతుంది ఇలాంటి వారికి చర్మగీతం పాడాలంటే మనమందరం కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకొని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేంతవరకు పనిచేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గూడూరులో వైభవంగా
# శ్రీరామ నవమి వేడుకలు



**గూడూరు, ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):** శ్రీ రామ నవమి సందర్భంగా గూడూరు పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం, కన్యక పరమేశ్వరి, శ్రీ రాజా రాజేశ్వరి దేవస్థానం, శ్రీ మహా లక్ష్మమ్మ గుడి, కోదండ రామస్వామి దేవస్థానం, నారాయణమ్మ గుడి, సాయి బాబా గుడి, పలు దేవాలయాల్లో శ్రీ రామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు విరివిగా తరలివచ్చారు అనంతరం దేవస్థాన కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

# నేడు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



**ఎమ్మిగనూరు. ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు మేరకు నియోజకవర్గంలో నాల్గవ విడత ఎన్నికల నామినేషన్ల 18 వ తేది నుంచి 25 తేదిన వరకు ప్రక్రియ ప్రారంభం కానున్నా యని రిటర్నింగ్ అధికారి చిరంజీవి పేర్కొన్నారు. మంగళ వారం తాహశీల్దార్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఏప్రిల్ 18 తేది నుంచి ఎన్నికల నామినేషన్ల 25వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వివిధ పార్టీల నామినేషన్లు దాఖలు స్వీకరణ జరుగుతుందన్నారు. 26 తేదిన 11 గంటలకు నామినేషన్లు దాఖలు పరిశీలన. 29వ తేదీ 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు వుంటుందన్నారు. మిగిలిన పోటిలో వున్న అభ్యర్థుల లిస్టు ప్రచురిస్తారన్నారు. వివిధ పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ల దాఖల సమయంలో అభ్యర్థితో పాటు నలుగురు తప్పా మరైవరికి అనుమతి వుందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే తప్పవు చర్యలు అన్నారు.

# నామినేషన్ ర్యాలీలకు అనుమతి తప్పనిసరి

**- గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి**



**గూడూరు,ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):** ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ల రోజు జరిగే ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎన్నికల నియమావలిని ఎవరు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు .గూడూరు పట్టణం లోని సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో డిఎస్పి సూర్య నారాయణ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతం గా నిర్వహించేందుకు అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 18 నుండి నామినేషన్లు ప్రారంభమవుతాయని నామినేషన్లు వేసే అభ్యర్థులు వారి రూట్ మ్యాప్ ర్యాలీకి అనుమతి తీసుకోవాలని కోరారు. సబ్ కలెక్టర్ కార్యాలయానికి వంద మీటర్ల అవతల ర్యాలీని నిలిపివేస్తామని నామినేషన్ కేంద్రానికి ఐదు మందికి మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. ప్రధాన పార్టీ అభ్యర్థుల నామినేషన్ రోజు అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎన్నికల నిబంధనలు రాజకీయ పార్టీ నాయకులు పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు.

# మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు



**గూడూరు, ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గూడూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు బుదవారం తిరుపతి లోని మంత్రి క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మేరిగ మురళీధర్ భారీ మెజార్టీతో గెలిచేందుకు వైసిపి నాయకులంతా కృషి చేసి పార్టీ ద్రోహులకు గుణపాఠం కలిగేలా ఎన్నికల్లో పనిచేయాలని సూచించినట్టు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి జరిగిన రెండు ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా వైసీపీ అభ్యర్థులు పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. తిరిగి మూడోసారి కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధించి పార్టీ మారిన ద్రోహులకు చెంప పట్టు లా ఉండాలని ఎప్పటికీ గూడూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దే అనేలా కృషి చేయాలని మంత్రి పెద్దిరెడ్డి చెప్పినట్టు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గూడూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎం ఆర్ సి రెడ్డి,,జగనన్న సేవా సమితి అధ్యక్షులు ఊటుకూరు మహేంద్ర రెడ్డి, గూడూరు నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఎన్నికల మేనేజ్మెంట్ కన్వీనర్ చేవూరు విజయ మోహన్ రెడ్డి, కోడూరు మీరా రెడ్డి, బత్తల రాజేష్, గోపాల్ తదితరులు ఉన్నారు.

### నేడు వైసిపి.తెదేపా
# ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్లు





**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** నేడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల సందర్భంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల దాఖలు స్వీకరణ సందర్భంగా గురువారం మొదటి రోజు నేడు ఇరుపార్టీల పోటాపోటీగా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా వైసిపి తెదేపా పోటి చేయనున్న నామినేషన్లు దాఖల స్వీకరణ పత్రాలను తాహశీల్దార్ కార్యాలయం నందు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి కి అందజేయనున్నారని ఇరు పార్టీల నాయకుల విశ్వసనీయ సమాచారం. ముందుగా అనంతరం 10.30 నిమిషాల మధ్యలో తెదేపా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బివి జయ నాగేశ్వర రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారని పార్టీ విశ్వసనీయ సమాచారం. అనంతరం 11.20 నిమిషాలకు వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుట్టా రేణుక నామినేషన్లు దాఖలు వేయనున్నట్లు పార్టీ వర్గాల విశ్వీనీయ సమాచారం.

# టీడీపీ జనసేన బీజేపీ నాయకులతో ఆత్మీయ సమావేశం

**మండల అధ్యక్షుడు రాజేంద్రన్ మీద అసంతృప్తి చెందిన పాలసముద్రం టీడీపీ నాయకులు**



**పాలసముద్రం, మండలం ఏప్రిల్17(ఆంధ్రపత్రిక):** మండలం శ్రీకావేరిరాజపురం పంచాయతీలో పాలసముద్రం మండల అధ్యక్షుడు రాజేంద్రన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు నియోజకవర్గ తెలుగు దేశం, బీజేపీ, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పాలసముద్రం మండలం తెలుగు దేశం పార్టీ మండలకమిటీ,నాయకులు,కార్యకర్తలు పూర్తిగా డుమ్మా కొట్టారు. పక్కన ఉన్న 5మండల నుంచి బిర్యానీ మందు డబ్బులు ఇస్తామని తెలిపి పాలసముద్రంకు తీసుకొచ్చినట్టుగా సమాచారం. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజేంద్రన్ ఒకవైపు వివిధ మండల కమిటీ, నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు మరోవైపు ఉన్నట్లుగా నిరూపితమైనది. ఈ సమావేశం బట్టి పలువురు గుసగుసలాడుతూ మండలంలో ఇన్ని రోజులపాటు ఏ కార్యక్రమానికి హాజరు కాకుండా పార్టీకి దూరంగా ఉంటున్న రాజేంద్రన్ వైసిపి నుండి టిడిపికి వచ్చిన ఇందిరమ్మ తో కుమ్మక్కై వైసీపీతో ముందుగానే బేరం మాట్లాడుకుని పార్టీని రెండు ముక్కలుగా చేయాలని కంకణం కట్టుకోని పార్టీకలో రెండు వర్గాలు చేసి టిడిపిని పూర్తిగా నాశనం చేసి మరల వైసిపికి పోవాలని పక్క ప్లాన్లు వేశారని పలువురు నాయకులు గుసగుసలాడుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు , జీడీ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పొన్న యుగంధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ పదవీ వ్యామోహంతో సొంత బాబాయ్ ని చంపిన వ్యక్తికి ఈ సారి ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారం కట్టబెట్టకూడదని పిలుపునిచ్చారు. సొంత చెల్లెళ్ళకే అన్యాయం చేస్తున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని, ఈ విషయం ఇద్దరి చెల్లెల్లు మీటింగ్ పెట్టి మరీ చెబుతున్నారని, జగన్మోహన్ రెడ్డి ఈ 5 సంవత్సరాల పాలనలో దోచుకోవడం తప్పితే అభివృద్ధి ఎక్కడా జరగలేదని, దోచుకున్న డబ్బుతో మరొకసారి మీ అమూల్యమైన ఓటును ధనమదంతో కొనడానికి వస్తున్నారని మరొక్కసారి ఎవ్వరూ మోసపోవద్దని అన్నారు. రాష్ట్రంలో టీడీపీ పార్టీ గెలిచిన తర్వాత చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద్ రావు పార్లమెంట్‌కు పంపించి తప్పనిసరిగా పరిశ్రమలు తీసుకు వస్తానన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో డాక్టర్ వి.ఎం థామస్ ను గెలిపిస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు, కల్పిస్తారని నియోజకవర్గంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వ పరంగా రావలసిన నిధులను కూడా తెప్పించి రైతులకు అండగా ఉంటారని 2024 ఎన్ని కలలో రెండు బటన్ లు నొక్కాలని ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద్ రావు కు జీడీ నెల్లూరు అభ్యర్థి డాక్టర్ వివిఎం థామస్ కు బటన్లు నొక్కి గెలిపించాలని పార్టీలో విభేదాలు పెట్టుకోకూడదని తెలిపారు.

### శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో
# శ్రీరామనవమి వేడుకలు



**మంత్రాలయం ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చనలు మధ్య శ్రీ ఆంజనేయస్వామికి సుప్రభాత సేవ, విశేషా పంచామృతాభిషేఖం నిర్వహించి మంగళహారతులు ఇచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలో సీతా, రాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి వివిధ రకాల పుష్పాలతో చూడముచ్చటగా అలంకరణ చేసి శ్రీ వైష్ణవ సంప్రదాయంలో పాంచారాత్ర ఆఘమం ప్రకారం అభిజిత్ లగ్నంలో మాంగళ్య ధారణ చేశారు. అనంతరం మంగలవాయిద్యాలు,భాజ భజంత్రీల నడుమ సీతారాముల విగ్రహాలను పల్లకిలో ఉంచి గ్రామపురవీధుల్లో ఊరేగించి మంగళహారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని, తమ మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమణయ్య, భీమాచార్యులు,భాస్కరా చార్యులు, సూర్యనా రాయణ చార్యులు,మధుసూధనా చార్యులు,శ్రీనివాస చార్యులు,సత్యన్న, వెంకటేష్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు మరల అమలు కావాలంటే
# జగన్ ముఖ్యమంత్రి కావాలి



**మంత్రాలయం, ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** సంక్షేమ పథకాలు మరల అమలు కావాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కర్నూలు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షురాలు సిత్ర సత్యనారాయణమ్మ అన్నారు. బుధవారం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కుటుంబ సభ్యులతో మంత్రాలయం కు వచ్చారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కావాలని రాఘవేంద్రస్వామిని మొక్కుకోవడడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఏడు ఎమ్మెల్యే, ఒక ఎంపీ స్థానం గెలవడం ఖాయం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహించే సిద్ధం సభ స్వచ్ఛంద ప్రజలు వస్తున్నారని దానిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారు. ప్రతిపక్ష నాయకులు ఎన్ని కుతంత్రాలు చేసిన మరోసారి 175కు 175 స్థానాల్లో వైఎస్సార్ సీపీ పార్టీ విజయం సాధించి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారన్నారు. ప్రజలు మంచి కోరి ఏకైక వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రామకృష్ణ, సీనియర్ నాయకులు వైస్సార్సీపీ కురువ సుంకన్న, మాజీ జడ్పీటీసీ కల్లూరు ,పూజారి వెంకట సాయినాథ్ డైరెక్టర్ బీసీ కార్పొరేషన్ తదితరులు పాల్గొన్నారు.

### ఆంజనేయ స్వామి
# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**హిందూపురం,ఏప్రిల్ 17 ( ఆంధ్ర పత్రిక) :** పట్టణ పరిధిలోని సడ్లపల్లిలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి ఎం. హెచ్. శ్రీరామిరెడ్డి జ్ఞాపకార్థం అయన భార్య నారాయణమ్మ, కుమారులు రూ. లక్ష రూపాయల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయాన్ని పునరుద్ధరిస్తూ నూతనంగా నిర్మించడం ఆనందదాయకంగా ఉందని అయన తెలిపారు. భవిష్యత్‌లో ఆలయ నిర్మాణం అయ్యేలోపు సాధ్యమైనంత సహాయం అందజేస్తామని తెలిపారు. అనంతరం నారాయణమ్మను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి,వెంకటేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, గోవింద్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి, ఆరివప్ప, గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుపై విచారణ



**మంత్రాలయం,ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఈనెల 11 తేదీన తాగునీటి విషయం పై బేగరి ఈరమ్మ, బేగరి మారెమ్మ పై దాడికి పాల్పడిన నలుగురు కురువ హనుమంతు, కురువ సోమేశ్, కురువ లక్ష్మీ కాంత్, కురువ వేణుల పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. అందులో భాగంగానే బుధవారం ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య కల్లుదేవకుంట గ్రామానికి వెళ్ళి ఫిర్యాదారులతో విచారణ చేపట్టారు. చట్టపరంగా చర్యంగా తీసుకుంటామని ఆయన తెలిపారు.

### ప్రచారంలో దూసుకెళ్తూ
# సమస్య తీర్చడానికి మీ వద్దకు వస్తున్న..



**పామిడి, ఏప్రిల్ 17, ఆంధ్ర పత్రిక:** గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం కుమారుడు యువకిశోరం. ఈశ్వర్.గత కొద్ది రోజుల నుంచి పామిడి మండలంలో సుడిగాలి పర్యటన చేస్తూ ప్రతి పల్లె గ్రామాలలో పర్యటిస్తూ మన బతుకులు బాగుపడాలంటే చంద్రన్న. ముఖ్యమంత్రి అయితే మన బతుకులు బాగుపడతాయని ఎదురు అక్కజంపల్లి గజరంపల్లి ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి ఇంటికి వెళుతూ ఉన్నప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు. ఏమి ఇబ్బందులు పెట్టారని అడిగి తెలుసుకుని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఈ బాధలు కొద్ది రోజులు మాత్రమే త్వరలో మన బతుకులు బాగుపడటం ఖాయమని ఎదురూరు గ్రామంలో పర్యటిస్తున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి భరోసా కల్పించడమే గాక మీకు ఏ సమస్య ఉన్నా ఈ ఇంటిలో సభ్యుడుల మాత్రమే చూసుకొని ఏ సమస్య ఉన్న నాకు తెలిపితే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మనమందరం బాగుపడాలంటే ముందుగా మన ఇల్లు బాగుండాలంటారు అది మన. నియోజకవర్గంలో మన ఇల్లు లాంటిది గుమ్మనూ రు జయరాం ఆకాండ మెజార్టీతో గెలిపిస్తే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని భరోసా కల్పించారు అందులో భాగంగానే గజిరంపల్లి గ్రామంలో ఎంపీటీసీ సభ్యులు ఈశ్వర్ కి పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి మేళ తాళాలతో స్వాగతం పలికారు మీరు ఈరోజు ఏమైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే క్షమించండి పెద్ద మనసుతో మనం అధికారంలోకి వచ్చిన తర్వాత మీ అందరికీ మన చంద్రన్న పెట్టిన భరోసా పథకాలే చాలు ఎందుకంటే ఈ మధ్యకాలంలో చాలామంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్ములూరు జయరాంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు ఆరోపణలు ఏవి పట్టించుకోకుండా ధైర్యంగా తెలుగుదేశం పార్టీ కోసం పని చేయండి మన మన కోసం కాకపోయినా భావితరాల కోసం చంద్రన్న ముఖ్యమంత్రి అయితే నిరుద్యోగ సమస్య రైతుల సమస్య సమస్యల్లో పరిష్కారము పరిష్కారమవుతాయని గ్రామస్తులతో భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పల్లె శీన. జనసేన మండల అధ్యక్షుడు ధనుంజయ. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రి మల ప్రభాకర్ చౌదరి బి శ్రీనివాసులు రెడ్డి ఎదురు భాస్కర్. ఓబులాపురం వెంకటేష్. రంగస్వామి ఎదురూరు కృష్ణ. రాజేష్ నాయక్ రామాంజనేయ నాయక్. మల్లేశ్వర్ రెడ్డి చంద్ర ఆచారి ఓబులేష్. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు



**బంగారుపాళ్యం-ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగా రుపాళ్యం మండలంలోని చీకూరు పల్లిలో వెలసిన శ్రీ కోదండరాముల వారి నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈనెల 17వ తేదీ శ్రీరామనవమి నుండి 25వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతిరోజు రాత్రి రత్నకుమారి భాగవతారినిచే హరికథ కాలక్షేపం ఉంటుందని 9వ రోజు స్వామి వారి పట్టాభిషేకం అనంతరం వసంతోత్సవం జరుపు కుని రాత్రి స్వామి అమ్మవార్ల ఊరేగింపు నిర్వహించబడునని తెలిపారు. స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### గూడూరు నియోజకవర్గాన్ని
# మహా నగరాలకు ధీటుగా అభివృద్ధిచేస్తా..

**- తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చింతా మోహన్**



**గూడూరు,ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దుగరాజ పట్టణం పోర్టు నిర్మాణ పనులు ప్రారంభించి గూడూరు నియోజకవర్గాన్ని మహా నగరాలకు దీటుగా అభివృద్ధి చేస్తామని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చింతామోహన్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చింతా మోహన్, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమయ్య ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా మోహన్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు కల్పిస్తుందని రైతుల రుణమాఫీ చేస్తుందని ఇంకా అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని వెల్లడించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సెజ్ లు ఏర్పాటు చేసి, వేలాది మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.

# ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించేందుకు చర్యలు..

## కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం, ఏప్రిల్ 17 ఆంధ్ర పత్రిక:** జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. కలెక్టర్ బుధవారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, డిఆర్వో కె. చంద్రశేఖర రావులతో కలిసి కలెక్టరేట్ ఎన్నికల విభాగం మీడియా సెంటర్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 సంబంధించి ఈనెల 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ జారి చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు (ప్రభుత్వ సెలవు దినాలు మినహా) ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 26వ తేదీన నామినేషన్ల స్క్రూటీని, 29వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు అన్నారు. మే 13వ తేదీన ఉదయం 7 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు పోలింగ్, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. పార్లమెంటుకు ఫారం-2 ఎ, అసెంబ్లీకి ఫారం-2 బిలో నామినేషన్లు దాఖలు చేయవలసి ఉంటుందని, ఫారం 26లో అఫిడవిట్ సమర్పించాలని, అఫిడవిట్లో అన్ని కాలమ్స్ నింపాలని తెలిపారు.




పార్లమెంటు నియోజకవర్గానికి పోటీచేయు జనరల్ అభ్యర్థులు 25,000/-, అసెంబ్లీ నియోజక వర్గానికి పోటీ చేయు జనరల్ అభ్యర్థులు 10,000/- రూపాయలు డిపాజిట్ చెల్లించవలసి ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పార్లమెం టుకు 12,500/-, అసెంబ్లీకి 5,000/-రూపాయలు డిపాజిట్ చెల్లించాలని, వీరు కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలన్నారు. రిజర్వు నియోజకవర్గానికి పోటీ చేయు అభ్యర్థు లు కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలన్నారు. నామి నేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు కొత్తగా బ్యాంకు ఎకౌంటు తెరచి, వివరాలు సమర్పించాలని, అన్ని ఎన్నికల ఖర్చులు ఈ ఎకౌంటు ద్వారా చేయాలన్నారు. నామినేషన్ పత్రాలలో గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులు తమను బలపరిచే ఒకరి సంతకం, ఇతరులు, ఇండిపెండెంట్లు 10 మంది బలపరిచే వారి సంతకాలు తప్పనిసరి అన్నారు. మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గానికి కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వారి చాంబర్, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి రిటర్నింగ్ అధికారి, బందర్ ఆర్డీవో కార్యాలయంలో, పెడన తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వారి చాంబర్, అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వారి చాంబర్, పామర్రు తాసిల్దార్ కార్యాల యంలో రిటర్నింగ్ అధికారి వారి చాంబర్, పెనమలూరు తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వారి చాంబర్, గన్నవరం తాసి ల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వారి చాంబర్, గుడివాడ ఆర్డిఓ కార్యాలయం రిటర్నింగ్ అధికారి వారి చాంబర్ లలో నామినేషన్లు దాఖలు చేయవచ్చు అన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించి, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డి.ఎస్.పి. స్థాయిలో, మచిలీపట్నం పార్లమెంట్‌కి ఏఎస్పి స్థాయిలో పోలీసు అధికారులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో మూడు కంపెనీల కేంద్ర భద్రతా బలగాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో అదనపు భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

### ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, ఏప్రిల్ 17, ఆంధ్ర పత్రిక:** సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా కృష్ణ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం సందర్శించారు.పోలింగ్ అనంతరం ఆయా నియోజకవర్గాల నుండి ఈవీఎంలు కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రానికి తరలించి, కౌంటింగ్ కేంద్రంలో ఆయా సెగ్మెంట్ల వారీగా కేటాయించిన స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచే వరకు ఏర్పాటు చేయవలసిన మార్గాలు, ఈవీఎంల రిసెప్షన్ కేంద్రాల ప్రదేశాలు కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.పోలింగ్ అనంతరం కౌంటింగ్ కేంద్రానికి ఈవీఎంలు పోలింగ్ సిబ్బందితో వచ్చే వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలు చదును చేసే పనులు కలెక్టర్ పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశాలు రోలర్ లతో పటిష్టం చేయించాలని సూచించారు. కృష్ణ విశ్వవిద్యాలయ భవనాలకు నలువైపులా వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములకు ఏర్పరచిన మార్గాలకు ఆయా వాహనాలు చేరేలా మార్గాలు చదును చేయాలన్నారు.నియోజకవర్గాల వారీగా మార్గ సూచికలు (సైనేజ్ బోర్డులు) ఏర్పాటు చేయాలన్నారు. విశ్వవిద్యాలయం ప్రాంగణం చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ పనులు వేగవంతం చేయాలని విశ్వవిద్యాలయ అధికారులకు సూచించారు.డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, సర్వే ఏడి మనీషా త్రిపాఠి, పి ఆర్ ఈ ఈ శ్రీనివాసరావు, కృష్ణ విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ సుందర కృష్ణ, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

### కరెంటు బిల్లు లేని

# ఆంధ్ర ప్రదేశ్ మా లక్ష్యం

**-వైఎస్సార్సీపీకెపి అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ భాస్కర్ చాగంటి**



**విజయవాడ,ఏప్రిల్ 17, ఆంధ్ర పత్రిక:** ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలను అందిస్తూ అదనంగా వాటితో పాటుగా ఉచిత హరిత విద్యుత్తుని బిల్లు లేకుండా మా పార్టీ అందిస్తుందని యంగ్ సీనియర్ రిచ్ కామన్ పీపుల్ కింగ్స్ పార్టీ(వైఎస్సార్సీపీకెపి) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ భాస్కర్ చాగంటి తెలిపారు. బుధవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో పరిశోధనలు చేసి ఖర్చు లేకుండా విద్యుత్తు ఉత్పత్తిని కనుగొన్నామని దానికి సంబంధించిన పేటెంట్ కూడా పొందామని తెలిపారు. దీని ద్వారా ప్రపంచ అగ్ర రాజ్యాలు ఇవ్వలేనిది, ఎక్కడా లేనిది, ఏ దేశములో ఎప్పుడూ చేయలేనిది, ఇప్పుడు మన భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఇంటికి బిల్లు లేని ఉచిత హరిత విద్యుత్తు అందించవచ్చని తెలిపారు. అందుకు రాష్ట్ర ప్రజల మద్దతు కోరుతున్నామని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే దేశ విదేశాల నుంచి లేటెస్ట్ టెక్నాలజీ తో మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీస్ మన ఆంధ్రప్రదేశ్లో కొలువు తీరేలాగా చేస్తామని,ఆధునిక టెక్నాలజీ ద్వారా రైతులకు హైడ్రోపోనిక్, వర్టికల్ ఫార్ములాకు సంబంధించిన విధానాలను ప్రవేశపెట్టి రైతులకు ఆదాయం మార్గాలను ప్రవేశపెడుతామని, ప్రతి విద్యార్థికి కూడా కేజీ టు పీజీ ఉచిత విద్యను ఇంటర్నెట్ యూనివర్సిటీ స్థాపించి అందిస్తామని తెలిపారు. ఇంతవరకు ఎంతోమంది ముఖ్యమంత్రిలని చూశామని ఒక్కసారి సైంటిస్ట్ ని ముఖ్యమంత్రిగా చేయడం ద్వారా అ అభివృద్ధి మనమందరం చూడవచ్చని అన్నారు .వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 175 నియోజకవర్గాలలో తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు. పోటీ చేయుటకు ఆసక్తి కలిగివున్న అభ్యర్థులకు, చదువుకున్న మేధావులకు మంచి పరిజ్ఞానం ఉన్న నాయకులకు సేవ చేయాలని దృక్పథం ఉన్న ప్రతి ఒక్కరికి కూడా ఆహ్వానం పలుకుతున్నామని, బీ. ఫామ్ పట్టాలు గుంటూరులోని తమ పార్టీ ఆఫీస్ వద్ద ఉచితంగా అందచేస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోరుకునే రాష్ట్ర ప్రజలు తమ ఎన్నికల గుర్తు ప్లేటు,గ్లాసులు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

### అంగరంగ వైభవంగా శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో

# సీతారాముల కళ్యాణం

**వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు గుడిపాటి శ్రీరామకృష్ణ**



**కలిదిండి, ఏప్రిల్ 17(ఆంధ్ర పత్రిక):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం వెంకటాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణము వంశపర్యం కుటుంబ ధర్మకర్త సభ్యులచే మేళ తాళాలతో, అత్యంత వైభవంగా కళ్యాణ ఉత్సవాలు శ్రీ గుడిపాటి శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం శాశ్వత ధర్మకర్త ఆలయ చైర్మన్, గుడిపాటి శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి మొదలు అంటే ఉగాది నుంచి శ్రీరామనవమి వరకు శ్రీరామ కళ్యాణం ఉత్సవాలు నిర్వహిస్తారు. పురాణాల ప్రకారం శ్రీరాముడికి, అందాల సీతమ్మకు ఈరోజునే పెళ్లి జరిగిందట అందుకే ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున సీతారాముల కల్యాణాన్ని ప్రతి రాముడు ఆలయంలోనూ ఘనంగా నిర్వహిస్తారు. అలాగే 14 ఏళ్ళు అరణ్యవాసం తర్వాత శ్రీరాముడు అయోధ్యకు పట్టాభిషేకుడైన రోజు కూడా ఇదేనని భక్తులు విశ్వాసం, తెలుగువారి తొలి పండగ ఉగాది తర్వాత, వచ్చే మరో విశిష్టమైన పండుగ శ్రీరామనవమి, శ్రీ మహావిష్ణువు ఏడో అవతారమైన శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారం నాడు పునరస్సు నక్షత్రపు కర్కాట లగ్నంలో అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల సమయంలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ప్రజలు శ్రీరామనవమిగా జరుపుకుంటారు, అని తెలియజేశారు. అంతేకాకుండా సీతారాములు ఆశీస్సులతో, రాష్ట్రానికి ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గుడిపాటి మురళి భాస్కర్ కృష్ణ, గుడిపాటి సత్యనారాయణ , గుడిపాటి వంశీ మరియు వేంపాటి మధు, వేంపాటి ప్రవీణ్ , ఫణి కుమార్, సాన బోయిన విష్ణుమూర్తి, మారగాని శ్రీనివాసరావు, దేశి నాగబాబు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బాదంపప్పులచక్కదనంతో

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకోండి!

**విజయవాడ,ఏప్రిల్ 17, ఆంధ్ర పత్రిక:** ఆరోగ్యమే మహాభాగ్యం అనే సామెత మన శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది, ఎందుకంటే ఇది మన మొత్తం ఆరోగ్యం, జీవన నాణ్యతను నేరుగా ప్రభావితం చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను ఏప్రిల్ 7న నా ఆరోగ్యం, నా హక్కు అనే థీమ్తో ఈ సంవత్సరం జరుపుకుంటున్నారు. బాదంపప్పుల చక్కదనంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకోండి. బాదంపప్పులలో విటమిన్ ఈ, మెగ్నీషియం, ప్రొటీన్, రిబోఫ్లావిన్ జింక్తో సహా 15 ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఈ సందర్భంగా ఢిల్లీలోని మాక్స్ హెల్త్కేర్లోని రీజనల్ హెడ్ - డైటెటిక్స్ రితికా సమద్దర్ మాట్లాడుతూ... నేటి జీవనశైలిలో, మన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం ఒక సవాలుగా ఉంటుందన్నారు. ప్రోటీన్, డైటరీ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు ఈ బీ2, అలాగే మెగ్నీషియం వంటి ఖనిజాలు నిండిన బాదం ఒక అనుకూలమైన, ఆరోగ్యకరమైన చిరుతిండిగా ఉపయోగపడుతుందన్నారు. బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ.... వేగవంతమైన వినోద ప్రపంచంలో చురుకుగా, ఉత్సాహంగా ఉండటం అవసరమన్నారు. బాదంపప్పును తన దినచర్యలో చేర్చడం వల్ల అవసరమైన పోషకాహారం, దీర్ఘకాల శక్తిని అందిస్తుందన్నారు. కొన్ని బాదంపప్పులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్లశక్తి స్థాయిలు పెరుగుతాయన్నారు. ప్రఖ్యాత న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ... బాదం ఒక అద్భుతమైన పోషక శక్తి, ఇది మన మొత్తం శ్రేయస్సును మెరుగుపరిచే అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందన్నారు. బాదం పప్పును మన దినచర్యలలో చేర్చడం ద్వారా మెరుగైన ఆరోగ్యం పొందవచ్చన్నారు. సెలబ్రిటీ పిలాట్స్ మాస్టర్ ఇన్స్ట్రక్టర్ యాస్మిన్ కరాచీవాలా మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడానికి సమతుల్య ఆహారం, స్థిరమైన వ్యాయామం చాలా ముఖ్యమైనవన్నారు. బాదం, ప చ్చి ఆకు కూరలు, సీజనల్ ఫ్రూట్స్ వంటి ఆహారపదార్థాలను చేర్చుకోవడం వల్ల మన ఆహారంలో అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. ప్రముఖ దక్షిణ భారత నటి ప్రణీత సుభాష్ మాట్లాడుతూ... బాదంపప్పును తన రెగ్యులర్ రొటీన్లో చేర్చుకోవడం వల్ల తన ఆరోగ్యం, శక్తి స్థాయిలు గణనీయంగా పెరిగాయి. రోజంతా తనను చురుకుగా ఉంచడంలో, ప్రకాశవంతమైన చర్మాన్ని నిర్వహించడంలో బాదం ముఖ్య పాత్రను పోషిస్తుందన్నారు.

### సీతారాముల కళ్యాణమహోత్సవ పూజా కార్యక్రమాలలో పాల్గొన్న

# జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ దంపతులు..



**మచిలీపట్నం, ఏప్రిల్ 17, ఆంధ్ర పత్రిక:** శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవం నందు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి దంపతులు, అడిషనల్ ఎస్పి అడ్మిన్ జి వెంకటేశ్వరరావు దంపతులు పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం కార్యక్రమాన్ని వీక్షించడానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ కల్యాణ మండపం నందు పోలీసు అధికారులు, పోలీసు రామాలయం కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఎస్.పి. అస్మి దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని, జగదభిరాముని కరుణాకటాక్షాలు పొందాలని, కుటుంబ సభ్యులంతా ఆయురారోగ్యాలతో, సుఖ సౌఖ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నా మన్నారు. ఈ శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని కృష్ణాజిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైభవంగా శ్రీరామ్ శోభాయాత్ర



**మచిలీపట్నం, ఏప్రిల్ 17, ఆంధ్ర పత్రిక:** నగరంలో శ్రీరామ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. పురవీధుల్లో జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ ఊరేగింపుగా హిందూ బంధువులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పంతం వెంకట గజేంద్రరావు, సతీష్, రాము, పెద్ద ఎత్తున శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

### ఏఐ టీవీల కొత్త యుగాన్ని

# ప్రకటించిన సామ్సంగ్




**విజయవాడ,ఏప్రిల్ 17, ఆంధ్ర పత్రిక:** భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కంపెనీ సామ్సంగ్ 'అన్‌బాక్స్ అండ్ డిస్కవర్'లో తన అల్ట్రా-ప్రీమియం నియో క్యూఎల్ఈడీ 8కె, నియో క్యూఎల్ఈడీ 4కె, ఓఎల్ఈడీ టీవీలను ప్రారంభించడం ద్వారా ఏఐటీవీల కొత్త శకాన్ని ప్రకటించింది. బెంగళూరులోని సామ్సంగ్ ఒపెరా హౌస్‌లో ఈ కార్యక్రమం జరిగింది. శ్రేణి నియో క్యూఎల్ఈడీ 8కె, నియో క్యూఎల్ఈడీ 4కె, ఓఎల్ఈడీ టీవీలు శక్తివంతమైన, ఏఐ ఆధారిత పరిష్కారాలతో వినోద అనుభవాన్ని మెరుగుపరుస్తాయి.

# ఇంటింటా వాటర్ వెరిఫికేషన్ కార్యక్రమం



**విజయవాడ,ఏప్రిల్ 17, ఆంధ్ర పత్రిక:** 53. 51.వ పోలింగ్ బూత్‌లో శంఖారావం మరియు వాటర్ వెరిఫికేషన్ కార్యక్రమం లో పాల్గొన్న తాడిగడప మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు శౌంఠి శివరామప్రసాద్ ఆరేపల్లి దాసు సంపర శేఖర్ కందుల శివరామయ్య కొక్కిలిగడ్డ రమేష్ తాడిశెట్టి ప్రసాద్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని ఇంటింటా వాటర్ వెరిఫికేషన్ కార్యక్రమం చూస్తూ పేద మద్దతు ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు ఎంతో మేలు చేస్తాయని సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు గాని బీసీలకు రక్షణ చట్టం రైతులకు సంవత్సరానికి 20000 ప్రోత్సాహ బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ విధానం ఎంతో ఉపయోగకరంగా బీసీలకు ఉపయోగపడుతుందని అలాగే ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదాని రేపు ఎలక్షన్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమీ అధికారంలోకి వస్తుందని వచ్చిన తర్వాత యువత మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రతి ఒక్కరు కూడా మచిలీపట్నం పార్లమెంట్ జనసేన అభ్యర్థి బాల సౌరి గారు క్లాస్ గుర్తు పెనమలూరు నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి బోడే ప్రసాద్ గారిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**తిరుమల, ఏప్రిల్ 17, ఆంధ్రపత్రిక :** తిరుపతి శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం మూలవర్లకు అభిషేకం చేశారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు ఊంజల్ మండపంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామివారి మఠం నుండి అర్చకులు నూతన వస్త్రాలను తీసుకొని విమాన ప్రదక్షిణగా వచ్చి స్వామివారి మూలవర్లకు, ఉత్సవర్లకు సమర్పించారు. ఆ తరువాత శ్రీరామ జన్మపురాణం, ఆస్థానం నిర్వహించారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీరామచంద్రమూర్తి తన ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిష్టించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ నాగరత్న, ఏఇఓ పార్థసారధి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### శ్రీవారి ఆలయంలో

# ఘనంగా శ్రీరామనవమి ఆస్థానం



**తిరుమల, ఏప్రిల్ 17, ఆంధ్రపత్రిక :** తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం శ్రీరామనవమి ఆస్థానాన్ని పురస్కరించు కొని సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీరాములవారు తన భక్తుడైన హనుమంతునిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు.

**హనుమంత వాహనం భగవత్ భక్తి ప్రాప్తి:** హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడు గా, నవవ్యాకరణ పండితుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయు డు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీ రామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురినీ చూసిన వారికి వేదాలతత్త్వం ఒనగూరుతుంది.

**శ్రీరామనవమి ఆస్థానం:** అనంతరం రాత్రి 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, ఇఓ ఎవి.ధర్మారెడ్డి దంపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తీరని దాహంతో వానరం

## భానుడు ప్రతాపంతో అల్లాడిపోతున్న మూగజీవాలు.



**ఆత్మకూరు, ఏప్రిల్17, ఆంధ్రపత్రిక:** ఆకలితో అలమటిస్తూ తమ కడుపు ఎవరు నింపుతారేమోనని ఎదురుచూస్తున్నాయి వానరాలు ఎండలు తీవ్ర రూపందాల్చడంతో మూగజీవులకు అటవీ ప్రాంతంలో ఆహారం లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తాగడానికి నీరు లేక, పండ్లు ఫలాలు లేక మూగజీవులు జాతీయ రహదారి వెంట దీనస్థితిలో దాహార్తిని తీర్చమని అడుగుతున్నాయి భానుడు ప్రతాపంతో మానవులతో పాటు, మూగ జీవాలు అల్లాడిపోతున్నాయి గుప్పెడు నీటి కోసం పరితపిస్తున్నాయి బుధవారం మర్రిపాడు మండలం బద్వేల్ వైపుగా వెళ్లే ఘాట్ రోడ్డులో జాతీయరహదారి ప్రక్కన ఒక వానరం తన దప్పిక తీర్చుకునేందుకు అక్కడ పడి ఉన్న వాటర్ బాటిల్ లో నీళ్ల కోసం నానా తంటాలు పడి దప్పిక తీర్చుకుంది అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సందర్భంగా మూగజీవులను కనికరించి జాతీయ రహదారి పై గంగుంట లింక్ రోడ్డు నుండి మర్రిపాడు ఘాట్ రోడ్డు కొండ దిగే వరకు అక్కడక్కడా రహదారి ప్రక్కన నీటి తొట్టెలలో నీటిని నింపి వాటి దాహార్తిని తీర్చేందుకు కరుణ హృదయం కలిగిన ఎవరైనా కృషి చేయాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

# మెట్ట నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తాం..

## ఆనం విమర్శలకు త్వరలోనే సమాధానం చెబుతాం

## అల్లంపాడులో రచ్చబండ కార్యక్రమం



**ఆత్మకూరు, ఏప్రిల్17, ఆంధ్రపత్రిక:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రికి మించి సంక్షేమ పాలన అందించారని, మేకపాటి కుటుంబానికి వైఎస్సార్సీపీలో అత్యధిక ప్రాధ్యానత ఉందని, మెట్ట నియోజకవర్గాలను తప్పక అభివృద్ధి చేస్తామని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. మర్రిపాడు మండలం చిన్న అల్లంపాడు, పెద్ద అల్లంపాడు గ్రామాలలో ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ నుండి వెళ్లిపోయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిలబడ్డారని, ఆయన ఎంపీ అభ్యర్థిగా రావడంతో ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ అభ్యర్థిగా నిలుచున్నారని అన్నారు. జిల్లాలో ఎన్నడూ లేని విధంగా పార్టీ నాయకులను ప్రలోభాలకు గురిచేస్తూ ప్యాకేజీలు అందచేస్తూ వారి పార్టీలో చేర్చుకుంటున్నారని, దీని వల్ల వైఎస్సార్సీపీ మేలే చేకూరిందని అన్నారు. ఏ నాయకుడు గ్రామం నుంచి వెళ్లిపోయారో ఆ ఊరి నుంచి మిగిలిన నాయకులందరూ కలిసి వైఎస్సార్సీపీలో విక్రమ్ రెడ్డి వెంట నడిచేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ప్యాకేజీ ప్రలోభాలకు ఎవరూ లొంగవద్దని, సంక్షేమ ప్రభుత్వం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అందించి ప్రజలకు అందించారని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రికి మించిన తనయుడిగా ముఖ్యమంత్రిగా సంక్షేమ పాలన సాగించారని, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. ఐదేళ్లలో ప్రతి గ్రామం అభివృద్ధిలోకి వచ్చిందని అన్నారు. ప్రతిపక్ష అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అనేక అర్ధరహిత విమర్శలు చేస్తున్నారని, విమర్శలకు త్వరలోనే సమాదా నాలు చెబుతారని అన్నారు. ఏఎస్ పేట జరిగిన కార్యక్రమంలో ఆనం రామానారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలపై సవాల్ఉంది చేస్తున్నా మని, మీరు చేసిన విమర్శలు నిజమని నిరూపించాలని అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా వచ్చిన తరువాతే ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామనారాయణరెడ్డి తిరుగుతున్నారని అన్నారు. అంతకు ముందు ఆత్మకూరు కాకుండా వెంకటగిరికి వెళ్లిపోయిన ఆనం మళ్లీ వేమిరెడ్డి అందచేసిన ప్యాకేజీలతో రాజకీయాలు చేస్తున్నారని, ఆయనకు త్వరలోనే సరైన సమాధానం చెబు తామని అన్నారు. ఇలాంటి వారికి ప్రజలు ఎవరూ నమ్మరని, సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలంతా మళ్లీ గెలిపించు కోవాలని కోరారు.

### బాలయ్య నామినేషన్ కార్యక్రమాలను

# జయప్రదం చేయండి



**హిందూపురం, ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక) :** ఉమ్మడి కూటమి అభ్యర్థి నందమూరి బాలకృష్ణ 19న తన నామినేషన్ దాఖలు చేస్తారని అయితే సాయంత్రం నియోజకవర్గం వ్యాప్తంగా ఉమ్మడి కూటమి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి రోడ్ షోలో నందమూరి బాలకృష్ణ పాల్గొంటారని ఉమ్మడి కూటమి సభ్యులు పేర్కొన్నారు. ఉమ్మడి కుటుంబ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ నామినేషన్ కార్యక్రమా న్ని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే వారి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిడిపి, బిజెపి, జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గ శాసన సభ్యులుగా మూడోసారి హ్యాట్రిక్ సాధించబోతున్న నందమూరి బాలకృష్ణ నామినేషన్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల తరలివచ్చి నామినేషన్ కార్యక్రమం విజయ వంతం చేయాలని పేర్కొన్నారు. 19న సాయంత్రం నాలుగు గంటల నుండి సుగూరూ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి స్వామివారి ఆశీస్సులు పొంది ప్రత్యేక పూజలు నిర్వహించుకుని ర్యాలీగా రోడ్ షోలో బయలుదేరి బెంగళూరు రోడ్ మీదుగా వాల్మీకి సర్కిల్ చిన్న మార్కెట్ మెయిన్ బజార్ మీదుగా గాంధీ సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ రోడ్ షో జరుగుతుందని అక్కడ బహిరంగ సభలో నందమూరి బాలకృష్ణ మాట్లాడతారని వారు తెలిపారు.

### పులి మస్తాన్ భౌతికయానికి

# నివాళులర్పించిన బొజ్జల బృందమ్మ



**తొట్టంబేడు, ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** తొట్టంబేడు మండలంలోని కనపర్తి గ్రామం నందు పులి మస్తానయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం వారి భౌతిక కాయానికి బొజ్జల బృందమ్మ పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మండలంలోని లింగామనాయుడు పల్లి గ్రామం నందు లోకనాథం నాయుడు స్వర్గస్తులయ్యారు. వారి భౌతిక కయానికి నివాళులార్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# చలివేంద్రం ప్రారంభం




**శ్రీకాళహస్తి ,ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక ):** శ్రీకాళహస్తి పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ప్రజాధ్యేయం దినపత్రిక ఆధ్వర్యంలో బుధ వారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏ.కామేష్ ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. వేసవి తాపం దృష్ట్యా పాదచారులు, వాహన చోదకుల దాహార్తిని తీర్చేందుకు ప్రెస్ క్లబ్, ప్రజాధ్యేయం దినపత్రిక సంయుక్తంగా చలివేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని కామేష్ తెలిపారు. వేసవి తాపం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడం కోసం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణవ్యాప్తంగా విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలియజేశారు. సూర్యతాపం వల్ల ప్రజలు వడదెబ్బకు గురికాకుండా నీటిని బాగా తాగాలని పిలుపునిచ్చారు. అనంతరం పాదచారులకు, వాహన చోదకులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. పాత్రికేయులు వాటంబేటి రవి, నెల్లూరు శీను, నత్తం హరిబాబు, కావేరిపాకం వెంకటేష్, పేటా లోకేష్, బాబు, జీ.చంద్ర, మునిచంద్ర, చక్రపాణి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత బొజ్జలదే




**తొట్టంబేడు, ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత బొజ్జలదే అని బొజ్జల బృందమ్మ అన్నారు. తెలుగుదేశం- బిజెపి - జన సేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలం, గుండెలి గుంట గ్రామం నందు బుధవారం బిసి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బొజ్జల బృందమ్మ హాజరయి గోపాలకృష్ణారెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సిమెంట్ రోడ్డు , తారు రోడ్డు, స్కూల్ కాంపౌండ్ వాల్సు, రైతుల కల్లాలు, పేదలకు గృహ నిర్మాణములు, పింఛనులు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన గొప్ప ఘనత మన గోపాలన్నకే దక్కుతుందని ఈ కార్యక్రమంలో చెప్పడం జరిగింది. ఈ గ్రామంలో అంగడిప్రసాద్ తెలుగుదేశం తీర్థంపుచ్చుకున్నాడు. బొజ్జలలి బృందమ్మమండల నాయకులు.కండువాలతో ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీరాష్ట్రలి కార్యదర్శిగాలిచలపతి నాయుడు , తొట్టంబేడు మండలఅధ్యక్షులుగాలి మురళి నాయుడు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బిజెపి కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి దసరాచారి, మాజీ పాల సొసైటీ చైర్మన్ రావిళ్ళ మునిరాజ నాయుడు, మిన్నల్ రవి ,ఉమేష్ రావు మోరే, సునీల్ కుమార్, పాండు రెడ్డి , మునిరాజ యాదవ్, మునిరాజ నాయుడు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చేన్ను రాఘవుల యాదవ్, మండల బీసీ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, రాజా యాదవ్, యూనిట్ ఇంచార్జ్ యూనిరాజ మొదలియార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ చోడవరం చంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ యానాదయ్య, మంగారెడ్డి, భయ్యా రెడ్డి, లోకనాథం, ప్రసాదు, రమేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు చంద్రమ్మ, మల్లీశ్వరమ్మ, చోడవరం వెంకటయ్య నెలబల్లి సునీల్ కుమార్ , గున్నయ్య, సాలి రాజా, లీలా మోహన్, మునిరత్నము, వెంకటాచలం తదితరులు నాయకులు కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్న వారిలో ఉన్నారు.

### కోలా ఆనంద్ ఆధ్వర్యంలో కోలాహలంగా

# శ్రీరామనవమి వేడుకలు



**శ్రీకాళహస్తి ,ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** శ్రీరామనవమి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు భాజపా నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీరామనవమి వేడుకల్ని అత్యంత వైభవంగా, భక్తి శ్రద్దలతో జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ అని నినాదాలుతో ఘనంగా శ్రీరామ నవమి వేడుకల్ని జరుపుకోవడం జరిగినది.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ దాదాపు 500 సంవత్సరాల తర్వాత అయోధ్యలో శ్రీరాముని యొక్క నవమి సందర్భంగా మొట్టమొదటిగా ఉత్సవాలు జరగడం నిజంగా మనందరి అదృష్టమని నరేంద్రమోదీని కొనియాడుతూ ఇదంత దేశ ప్రజల పూర్వజన్మ సుకృతమని అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ తెలిపారు. అదేవిధంగా దేశమంతా ప్రతి ఊరిలో నవమి ఉత్సవాలు జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శ్రీరామ నవమి వేడుకల్లో భాజపా నేతలు అసెంబ్లీ కో - కన్వీనర్, జిల్లా సెక్రటరీ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీమతి కంద్రిగ ఉమ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుప్పా ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణారెడ్డి, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, జిల్లా కిసాన్ మోర్చా సభ్యులు పగడాల ప్రతాప్,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమర్నాథ్, పట్టణ ఉపాధ్యక్షులు లింగా బత్తిన గోపాల్, చెంగల్ రాయల్ రెడ్డి, వీరా స్వామి ఆచారి,ప్రధాన కార్యదర్శులు కోనేటి అయ్యప్ప, మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, శ్రీపురం సుధాకర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చొక్కాని రవి చంద్ర, కోట వెంకటేశ్వర్లు, రమేష్ యాదవ్, పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు యతీష్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు సజ్జ హరీష్, చందు రాయల్ శ్రీధర్, చెంచు రెడ్డి, వెంకట్రాయలు, సిద్ధూ, గిరిధర్ సాయి, లోకేష్, నాని, కోలా మురళి, రాజా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### కనుల పండుగగా

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధమైన శ్రీ పట్టాభిరామ మందిరం నందు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ ఉత్సవ విగ్రహాలను పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి కళ్యాణ వేదికపై కొలువు తీర్చారు, అనంతరం గణపతి పూజ పలు రకాల విశేష పూజలు నిర్వహించి దీప దూప నైవేద్యాలను సమర్పించారు.అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ వేదమంత్రాల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం కనుల పండుగ గా బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు ఆలయఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.వి నాగేశ్వరరావులి దంపతులు పాలకమండలి సభ్యులు ,ప్రత్యేక ఆహ్వానితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకున్నారు. కళ్యాణ వేదిక ప్రాంతమంతా జై...శ్రీరామ్ జై.... జై.... శ్రీరామ్ నామస్మరణ లతో మారుమోగింది.

### కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం..

# పట్టించుకోని విద్యుత్ అధికారులు



**తొట్టంబేడు, ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** తొట్టం బేడు మండలంలోని తొట్టం బేడు పంచాయతీ పరిధిలో ఉన్న బీడీ కాలనీలో గత పది రోజులుగా విద్యుత్ స్తంభం విరిగిపై కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. అయినా విద్యుత్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని బీడీ కాలనీ అసలు ఆవేదన చెందుతు న్నారు. బీడీ కాలనీవాసులు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని అంటున్నారు. ప్రమాదం జరిగితే గాని అధికారులు పట్టించుకోరా అంటూ పండిపడు తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విరిగిన విద్యుత్తు తొలగించి కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని ఆ కాలనీవాసులు అధికారులు కోరుతున్నారు.

### సీతారామ కళ్యాణ మహోత్సవంలో

# పాల్గొన్న ముత్తుముల, మాగుంట



**బేస్తవారిపేట, ఏప్రిల్ 17(ఆంధ్ర పత్రిక):** శ్రీరామ నవమి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపం లో బిజెపి నాయకులు జే.వి నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఒంగో లు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి మరియు గిద్దలూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీ సమేతంగా కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

## ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,ఏప్రిల్17, ఆంధ్రపత్రిక:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమాభివృద్ధికి ఆకర్షితులై గ్రామీణ ప్రాంతాల నుండి భారీగా పలు పార్టీలనాయకులు వైఎస్సార్సీపీలో చేరుతున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం చేజర్ల మండలం బోడిపాడు గ్రామంలో పెరుమాళ్లపాడు, తూర్పుకంభంపాడు గ్రామాలకు చెందిన 30 కుటుంబాలకు చెందిన వారు వైఎస్సార్సీపీలో చేరారు. దీంతో ఎమ్మెల్యే మేకపాటి వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని, ఇలాంటి సంక్షేమ పాలన కొనసాగేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎసఆర్సీపీ ప్రభుత్వం మళ్లీ వచ్చేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేద్దామని అన్నారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి

# బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపు తథ్యం



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17 (ఆంధ్ర పత్రిక):** టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపు తథ్యమనిజనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొట్టేసాయి అన్నారు. జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని 16 , 17 వార్డులలో శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం - జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తో కలిసి జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొట్టేసాయి బుధవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి అయిన బొజ్జల సుధీర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కొట్టేసాయి మాట్లాడుతూ బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపు తథ్యం అని, శ్రీకాళహస్తి లో అవినీతిని అంతం చెయ్యాలి అంటే కూటమి అభ్యర్థి ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు,కుమార్ ,మాధవ మహేష్,ప్రసాద్, చిరంజీవి,జానీబాషా,హుస్సేన్, ఢిల్లీబాబు, నారాయణ,నవీన్ జనసైనికులు పాల్గొనారు.

# విపక్షాల మీదకు నెట్టడం దారుణం

(మొదటిపేజీ తరువాయి)

కుట్ర చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నా యుడు ఆగ్ర హం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... గతంలో కోడికత్తి డ్రామాలో ఒక దళిత బిడ్డను ఐదేళ్ల పాటు జైలుపాలు చేశారని.. ఇప్పుడు బీసీ వర్గానికి చెందిన సతీష్ అనే అమాయకపు యువకుడిని ఇరికిస్తున్నారని ఆరోపించారు. కిరాయి ఇస్తామని తీసు కెళ్లారని, డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టారని... కడుపులో మండి గులకరాయి విసిరాడని సదరు వ్యక్తి చెప్పాడని...దీనికి టీడీపీకి సంబంధం ఏంటని ప్రశ్నించారు. టీడీపీపై నెట్టడానికి సిగ్గని పించటం లేదా అంటూ విరుచుకు పడ్డారు.

# అమరావతి నమూనా గ్యాలరీ ధ్వంసం

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించారు. అమరావతి ముఖచిత్రం, చారిత్రక ఘట్టాలు, మ్యాప్‌లు, కట్టడాలకు సంబంధించిన నమూనాలు, విశేషాలను తెలిపే బోర్డులను గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రదేశానికి సరైన రక్షణ ఏర్పాటు చేయలేదు. ఆ ప్రాంగణానికి ఉన్న గేట్లనూ అక్రమార్కులు తొలగించి పక్కన పడేశారు. ప్రస్తుతం అక్కడ సెక్యూరిటీ సిబ్బంది కూడా లేరు. రాజధాని ప్రాంతంలో ఇప్పటి వరకు రోడ్లను ధ్వంసం చేసి ఇసుక, కంకర, మట్టి, ఇనుము చోరీ చేసిన దుండగులు.. ఇప్పుడు శంకుస్థాపన ప్రాంతాన్నీ ధ్వంసం చేయడం దారుణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బిజెపి 150 సీట్లకే పరిమితం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఆయన బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో కాంగ్రెస్, ఎస్పీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.'ఎన్ని గెలుస్తామో ముందే జోష్యం చెప్పలేను. 15-20 రోజుల క్రితం బీజేపీ లోక్ సభ ఎన్నికల్లో 180 సీట్లు గెలుస్తుందని అనుకున్నా. కానీ, బీజేపీ గ్రాఫ్ రోజు రోజుకి పడిపోతుంది. బీజేపీ కేవలం 150 సీట్లలో మాత్రమే గెలుస్తుంది. మాకు అన్ని రాష్ట్రాల నుంచి రిపోర్టులు అందాయి. కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంది. మాది ఉత్తరప్రదేశ్‌లో చాలా బలమైన కూటమి. మాకు మంచి ఫలితాలు వస్తాయి.గత పదేళ్లలో ప్రధాని మోదీ నోట్లరద్దు చేశా రు. బడా వ్యాపారవేత్తల కోసం తప్పడు జీఎస్టీ అమలు చేసి ఉపాధి తగ్గించారు. యువతకు ఉపాధి కోసం మేము 23 విప్లవాత్మకమైన ఆలోచనలు చేశాం. ఉత్తరప్రదేశ్‌లోని గ్రాడ్యుయేట్లు, డిప్లొమా చేసినవారికి అప్రెంటిస్‌షిప్ హక్కును కల్పి స్తాం. యువత బ్యాంకు ఖాతాలో ఏడాదికి లక్ష రూపాయలు జమ చేస్తాం. కోట్లాది మంది యువతకు ఈ హక్కులు కల్పి స్తాం. పేపర్ లీకులు జరగకుండా చట్టం చేస్తాం' అని రాహుల్ గాంధీ తెలిపారు.ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ ప్రపంచంలోనే అతి పెద్ద దోపిడి పథకమని అన్నారు. అదే విధంగా అవినీతిలో ప్రధాని మోదీ ఒక ఛాంపీయన్ అని మండిపడ్డారు. ప్రధాని స్క్రిప్ట్ ఆధారంగా ఇంటర్వ్యూలో మాట్లడారని ఎద్దేవా చేశారు. 'కొన్ని రోజుల కిత్రం ఓ ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ మాట్లాడారు. అందులో ఎన్నికల బాండ్ల గురించి ప్రస్తావించారు. ఎ?న్నికల బాండ్లు రాజకీయాల్లో పారదర్శకత కోసం తీసుకువచ్చామని సమర్థించుకున్నారు. అలాంటప్పుడు సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసింది. పారదర్శకత కోసమే అయితే బీజేపీకి విరాళాలు ఇచ్చిన వారి పేర్లు ఎందుకు దాచారు. ఏయే తేదీల్లో విరాళాలు అందజేశారో ఎందుకు దాచారు'అని రాహుల్ గాంధీ నిలదీశారు.

# జాబిల్లిపై కాలుపెట్టే వరకు ప్రయత్నాలు

(మొదటిపేజీ తరువాయి)

అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మరోసారి స్పందించారు. భవిష్యత్తుల్లోనూ మరిన్ని జాబిల్లి యాత్రలు చేపడతామని చెప్పారు. అహ్మదాబాద్‌లో ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. 'చంద్రయాన్-3 విజయవంతమైంది. దాన్నుంచి డేటాను సేకరించి శాస్త్రీయ అధ్యయనం చేస్తున్నాం. ఇక, జాబిల్లిపై భారతీయుడు అడుగుపెట్టేంతవరకు చంద్రయాన్ సిరీస్‌లను కొనసాగించాలని అనుకుంటున్నాం. అంతకంటే ముందు ఇంకా చాలా సాంకేతికతలపై పట్టు సాధించాలి. అక్కడికి వెళ్లి తిరిగి రావడంపై పరిశోధనలు చేయాలి. తదుపరి మిషన్‌లో దీన్ని ప్రయత్నిస్తాం అని వెల్లడించారు. భారత్ త్వరలో చేప ట్టబోయే గగన్‌యాన్ గురించి సోమనాథ్ మాట్లాడారు. 'దీనికంటే ముందు ఈ ఏడాది ఓ మానవరహిత మిషన్‌ను చేపట్ట నున్నాం. ఏప్రిల్ 24న ఎయిర్‌డ్రాప్ వ్యవస్థను పరీక్షించనున్నాం. ఆ తర్వాత వచ్చే ఏడాది మరో రెండు మానవరహిత యాత్రలను చేపట్టబోతున్నాం. అన్నీ అనుకూలిస్తే 2025 చివరికి గగన్‌యాన్ ప్రయోగం చేపడతాం అని పేర్కొన్నారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఇప్పటికే నలుగురు వ్యోమగాములను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ ప్రాజె క్టులో ఇస్రో కీలక ముందడుగు వేసింది. మనుషులను సురక్షితంగా తీసుకెళ్లడానికి అనువైన అఇ20 క్రయోజనిక్ ఇంజి న్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రయోగంతో వ్యోమగాములను 400 కిలోమీటర్ల ఎత్తులో భూకక్ష్యలోకి పంపుతారు. ఇందు కోసం ఎల్‌వీఎం-మార్క్3 రాకెట్‌ను ఉపయోగించనున్నారు. దాదాపు 3 రోజుల తర్వాత భూమికి తిరిగొస్తారు. తిరుగు ప్రయాణంలో వ్యోమనౌక సముద్ర జలాల్లో ల్యాండ్ అవుతుంది.

# సీపీఎంపై రాజ్‌నాథ్‌సింగ్ ఫైర్..

(మొదటిపేజీ తరువాయి)

పాకిస్తాన్, చైనా న్యూక్లియర్ బాంబులను కలిగి ఉన్నప్పుడు మనం వాటిని వదులుకుంటే ఎలా. సీపీఎం తీరు దేశ భద్రతతో ఆటలాడినట్లుంది. సీపీఎం హామీపై కాంగ్రెస్ పార్టీ వెంటనే తన వైఖరి వెల్లడించాలి'అని రాజ్‌నాథ్ డిమాండ్ చేశారు. సీపీఎం, కాంగ్రెస్ కలిసి కేంద్రంలో దోచుకోవాలని చూస్తున్నాయని, ఇది తాము జరగనివ్వబోమని రాజ్‌నాథ్ చెప్పారు. కాగా, కేరళలో ఏప్రిల్ 26న రెండో దశలో భాగంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్, బీజేపీ మధ్య త్రిముఖ పోరు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

# భారీ వర్షాల ఎఫెక్ట్..

(మొదటిపేజీ తరువాయి)

రోడ్లు, రైల్వే స్టేషన్‌లు, విమా నాశ్రయాలు.. ఇలా ప్రతి చోట వరద బీభత్సం సృష్టించింది. ఆ దేశ చరిత్రలో ఇదే అతిపెద్ద కుంభవృష్టి అని అధికారిక వర్గాలు చెబుతున్నాయి.వరద నీరు భారీగా చేరడంతో రోడ్లపై కార్లు ఎక్కడికక్కడా నిలిచిపోయాయి. కార్లు సగం నీటితో మునిగిపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమి స్తున్నాయి. ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో వరద చేరి విమానాలరాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రన్‌వేపై మోకాలి లోతు నీరు ఉండటంతో ఇక్కడికి వచ్చే విమానాలనుని దారిమళ్లిస్తున్నారు.వర్షాల కార ణంగా దుబాయ్ నుంచి వచ్చేవి, వేళ్లే విమానాలు మిఒత్తం 500కి పైగా రద్దయ్యాయి. మరి కొన్నింటిని దారి మళ్లీంచారు. అత్యవసరమైతే తప్ప విమానాశ్రయానికి రావద్దని ప్రయా ణికులను అధికారులు హెచ్చరించారు కఠిన సవాళ్లను ఎదుర్కొంటూ వీలైనంత త్వరగా ఎయిర్ పోర్టులో కార్యక లాపాలను పునరుద్ధరించడానికి తాము ప్రయత్నిస్తున్నట్లు దుబాయ్ విమా నాశ్రయ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. భారత్-దుబాయ్ మధ్య 28 విమానాలు రద్దయ్యాయి. ఈ మేరకు భార పౌర విమానాయనశాఖ తెలిపింది.వీటిలో భారత్ నుంచి దుబాయ్ వెళ్లేవి 15 కాగా, అక్కడి నుంచి వచ్చే 13 విమానాలను రద్దు చేసినట్లు తెలిపారు. మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని వెల్లడించారు.

# అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

(మొదటిపేజీ తరువాయి)

దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై కన్పించిన 'సూర్య తిలకం తో భక్తజనం పరవశించిపోయింది. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడి లోని రాముడి విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి. మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్యకిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా? గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం విని యోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇకపోతే శ్రీరామనవమి వేడుకలతో ఆధ్యాత్మిక శోభతో అయోధ్య పరవశించింది. రామ్ లల్లా సూర్య తిలకం కార్యక్రమానికి ముందు ఆలయ అర్చకులు బాల రాముడికి దివ్య అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రామనవమి సందర్భంగా తెల్లవారుజామునే ఆలయం తెలిచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. భక్తులు పోటెత్తడంతో అర్ధరాత్రి వరకు ఆలయం తెరిచే ఉంటుందని, మొత్తం 19 గంటల పాటు దర్శన ఏర్పాట్లు కల్పిస్తామని ఆలయ పూజారులు తెలిపారు. ఈ క్రమంలో తెల్లవారు జామున నిర్వహించిన అభిషేకం కార్యక్రమం వేద మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా జరిగింది. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఆలయ అధికారులు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# రామరాజ్యం స్థాపిద్దాం





(మొదటిపేజీ తరువాయి)

భావితరాల భవిష్యత్తు కోసం చేసే ధర్మ యుద్ధమని, ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు తెలుగు తమ్ముళ్లు మాదిరిగా ప్రజలంతా టిడిపి, జనసేన, బిజెపి జెండాలను పట్టుకోవాలి అన్నారు. జనసేన టిడిపి, బిజెపి కలిసి మీ ముందుకు వచ్చాం, మా స్వార్థం కోసం కాదు అధికారం కోసం కాదు ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే మేమంతా కలిసి కట్టుగా ముందుకు వచ్చాం అని అన్నారు. టిడిపి జనసేన బిజెపిలో ఉమ్మడి కూటమితో రామరాజ్యాన్ని స్థాపిస్తామని, జగనాసురుని ఇంటికి పంపించేందుకు సమిష్టిగా కృషి చేయాలని, దేశమంతా రాములోరి కళ్యాణం జరిపి రాష్ట్రం ప్రజలు బాగుండాలని కోరుకునే రోజునే త్వరలో రామరాజ్యాన్ని స్థాపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు జగన్ పరిపాలనపై నిప్పులు చెరిగారు రాష్ట్రంలో గత ఐదేళ్లుగా రాక్షసి పాలన కొనసాగుతుందని దుయ్య పట్టారు. పెడన నియోజకవర్గం లో ఉన్న స్థానిక సమస్యల గురించి ఆయన మాట్లాడుతూ పెడనలో ఉన్న చేనేత రంగాన్ని ప్రోత్సహించింది తెలుగుదేశం హయాంలోనని, ఈ జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేనేత ప్రోత్సాహకాలు అన్నీ కూడా నిర్వీర్యం చేశాడని ధ్వజ మెత్తారు. కృత్తివెన్ను బంటుమిల్లి మండలాలకు తాగునీటి



సాగునీరు సమస్య అధికంగా ఉందని తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత దానికి ఒక ప్రణాళిక బద్ధంగా ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రజా గళం సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ త్వరలోనే రావణ రాజ్యం పోయి రామరాజ్యం వస్తుందని,ఈ ఐదు సంవత్సరాలు ఒక దుర్మార్గమైనటువంటి పాలనను ఈ రాష్ట్ర ప్రజలు చూశారని అతి త్వరలోనే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంతే రోజు దగ్గరలోనే ఉంది అని ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు జనసేన టిడిపి బిజెపి కలిసి ఈ ధర్మ యుద్ధాన్ని చేస్తున్నామని జగన్మోహన్ రెడ్డి పెట్టే ప్రలోభాలకు లోను కాకుండా విజ్ఞతతో వ్యవహరించి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలనివిజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో మత్స్యకారులకు పవన్ కీలక హామీ ఇచ్చారు. మత్స్య సంపద పెంచేందుకు కేంద్రం త్వరలో చర్యలు చేపట్టబోతుందని తెలియజేసిన ఆయన కూటమి అధికారంలోకి రాగానే వీర ప్రాంతాలలో జెట్టీలను నిర్మిస్తామని హామీ ఇస్తూ ఉపాధి కల్పించే బాధ్యతను కూడా తాను తీసుకుంటానని ఈ సందర్భంలో మత్స్యకార సోదరులకు పవన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాల సవితోపాటు, పెడన నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ తదితరులు ప్రచార వాహ నం పైనుంచి మాట్లాడడం జరిగింది.పెడన వీధులన్నీ జన సంద్రాన్ని తలపించాయి.

# అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ..

(మొదటిపేజీ తరువాయి)

కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై కన్పించిన 'సూర్య తిలకం తో భక్తజనం పరవశించిపోయింది. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడి లోని రాముడి విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి. మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్యకిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా? గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇకపోతే శ్రీరామనవమి వేడుకలతో ఆధ్యాత్మిక శోభతో అయోధ్య పరవశించింది. రామ్ లల్లా సూర్య తిలకం కార్యక్రమానికి ముందు ఆలయ అర్చకులు బాల రాముడికి దివ్య అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రామనవమి సందర్భంగా తెల్లవారుజామునే ఆలయం తెలిచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. భక్తులు పోటెత్తడంతో అర్ధరాత్రి వరకు ఆలయం తెరిచే ఉంటుందని, మొత్తం 19 గంటల పాటు దర్శన ఏర్పాట్లు కల్పిస్తామని ఆలయ పూజారులు తెలిపారు. ఈ క్రమంలో తెల్లవారు జామున నిర్వహించిన అభిషేకం కార్యక్రమం వేద మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా జరిగింది. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఆలయ అధికారులు ఎక్స్ లో పోస్ట్ చేశారు. మరోవైపు.. రామనవమి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఐదు శతాబ్దాల నిరీక్షణ ఫలించి రామ మందిరంలో బాల రాముడిని పూజించే భాగ్యం లభించిందని ప్రధాని చెప్పారు. ఈ శుభ సందర్భంలో నా హృదయం భావోద్వేగం, కృతజ్ఞతతో నిండిపోయాయన్నారు. ఈ ఏడాది నేనూ, లక్షలాది మంది నా దేశ ప్రజలు అయోధ్యలో రామ్ మందిరాన్ని దర్శించుకున్నాం.

# దూకుడు పెంచిన జనసేన

(మొదటిపేజీ తరువాయి)

అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీ అభ్యర్థులకు బి ఫారాలు అందజేశారు. తొలి ఫారంను జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్, లోకం మాధవికి పవన్ అందజేశారు. తనతో సహా 20 మంది ఎమ్మెల్యే, ఇద్దరు ఎంపీ అభ్యర్థులకు బి ఫారాలను పవన్ ఇచ్చారు. పాలకొండ నుంచి జయకృష్ణ వ్యక్తిగత కారణాలతో రాలేకపోయారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే జనసేన అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ బీఫామ్‌లు అందజేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 21 అసెంబ్లీ, ఇద్దరు లోక్‌సభ అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తొలుత నాదెండ్ల మనోహర్‌కు బీఫామ్ అందజేశారు. తెదేపా, భాజ పాతో పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, రెండో పార్లమెంట్ సీట్లు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ సంద'ర్భంగా పవన్ మాట్లా డుతూ... ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. అందరం కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలే దేవుళ్లు.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానానికి కృషి చేస్తాం. విద్య, ఉపాధి అవకాశాలు, అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తాం. వలసలు లేని, పస్తులు లేని వికసిత ఏపీ ఏర్పాటు మనందరి బాధ్యత. జనసేన, తెదేపా, భాజపా కూటమి గెలుపునకు చిత్తశుద్ధితో కృషి చేస్తాం. అవినీతి, రాక్షస పాలనను తరిమికొట్టాలి. అందరూ కలిసి పనిచేయాలి.. ప్రజల్లోకి వెళ్లాలి. వివాదాలకు తావులేకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పార్టీ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడి యాతో మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు చాలా కీలకమని.. ప్రతిఒక్కరూ క్షేత్ర స్థాయిలో పర్యటనలు, ప్రచారం చేయాలన్నారు. ఈ ఐదేళ్లల్లో జరిగిన దాడులు, దారుణాలు ప్రజలకు వివరించాలన్నారు. పవన్ కల్యాణ్ మనపై నమ్మకంతో అవకాశం కల్పించారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ప్రజలకు మనమేం చేస్తామో, ఏమి చేయగలమో వివరించాలన్నారు. బీజేపీ, టీడీపీ నేతలను కలుపుకుని విజయమే లక్ష్యంగా అడుగులు వేయాలన్నారు.

# నేడు నాలుగోదశ ఎన్నికలకు నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

రాజీవ్ కుమార్ సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ విడుదల చేయగా.. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతి యుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరగనుంది. లోక్‌సభ ఎన్నికలకుగానూ ఇదివరకే మూడు దశల ఎన్నికల నోటిఫికేషన్లు ఇసి విడుదల చేసింది. 18న నాలుగో దశ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ఇసి ఏర్పాట్లు చేస్తోంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ (25 స్థానాలు), తెలంగాణ (17), బిహార్ (5), ఝార్ఖండ్ (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), ఒడిశా (4), ఉత్తర్ ప్రదేశ్ (13), పశ్చిమ బెంగాల్ (8), జమ్మూకాశ్మీర్ (1). గురువారం ఆంధప్రదేశ్, తెలంగాణలో ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. అదే రోజు నుంచి అంటే 18 నుంచే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు దాఖలుకు గడువు ఇచ్చారు. ఈ 26న నామినేషన్ల పరిశీలన చేపడతారు. చివరికి ఈ నెల 29న నామినేషన్ల ఉప సంహరణతో ఈ పక్రియ పూర్తి అవుతుంది. నాలుగో దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ స్థానాలకు, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఖాళీ అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఇదే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4 న ఓట్లు లెక్కించి, విజేతల్ని ఇసి ప్రకటించనుంది. ఈ క్రమంలో గురువారం ఏపీ, తెలం గాణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదేరోజు నామినేషన్ల పక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్లు దాఖలుకు తుది గడువు - ఏప్రిల్ 25. ఃనామినేషన్ల పరిశీలన - ఏప్రిల్ 26, నామినేషన్ల ఉప సంహరణ - ఏప్రిల్ 29, ఏపీ, తెలంగాణలో ఎన్నికలు - మే 13న నిర్వహిస్తారు. తొలిదశలో ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎన్నికలు జరుగుతాయి. మొత్తం 102 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 2వ దశ ఎన్నికలు- ఏప్రిల్ 26న నిర్వహించనున్నారు. అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 4తో ముగిసింది. రెండవ దశలో 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 89 స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఫేజ్ 3 ఎన్నికలు- మే 7న పోలింగ్.. కాగా, అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 19తో ముగియనుంది. మూడో దశలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 94 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 4వ దశ ఎన్నికలు- మే 13న ఓటింగ్ జరగనుండగా.. అభ్యర్థుల నామినేషన్ల తుది గడువు ఏప్రిల్ 25తో ముగియనుంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. 5వ దశ ఎన్నికలు- మే 20న పోలింగ్ నిర్వహించనుంది. మే 3 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఐదవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 49 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ 6వ దశ ఎన్నికలు- మే 25న ఎన్నికలు ఉండగా.. మే 6తో అభ్యర్థుల నామినేషన్ల గడువు ముగియనుంది. ఆరవ దశలో 7 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు ఉంటాయి. 7వ దశ ఎన్నికలు- జూన్ 1న పోలింగ్ జరగాల్సి ఉండగా.. అభ్యర్థుల నామినేషన్ల గడువు మే 14తో ముగియనుంది. ఏడవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ నాలుగున కౌటింగ్ చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

# కళ్యాణం.. కమనీయం

(మొదటిపేజీ తరువాయి)

మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం రామాలయంలో మూలవరులకు మొదట కళ్యాణం జరిగింది. ఆపై ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా మిథులా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా.. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు రుత్వికులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. తరువాత తలంబ్రాల కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగే కార్యక్రమాలను అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్తి చేశారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామిఅమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పట్టువస్త్రాలను సమర్పించారు. కళ్యాణం సందర్భంగా సీతారామచంద్రస్వామి వారలకు ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తులను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య మిథిలా మైదానంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. రజత సింహాసనంపై సీతా రామచంద్ర స్వాములను ఆసీనులను చేశారు. తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపత్వర్థం 'శ్రీయం ఉద్వాః హిష్షే' అన్న సంకల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు. మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పోదక స్నానం జరిపి వరపూజ కార్యక్రం జరిపారు. కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు.అర్చక స్వాములు స్వామి వారికి నూతన వస్త్రాలను అలంకరించారు. అభిజిత్ లగ్నం సమయంలో సీతారాముల ఉత్సవమూర్తుల శిరసుపై జీలకర్రబెల్లం ఉంచి.. అనంతరం భక్తరామదాసు చేయించిన మంగళ సూత్రాలతో సూత్రధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. కల్యాణ వేడుకలో వేలాది మంది భక్తులు వీక్షించి పరవశించి పోయారు. కల్యాణం జరిగిన మిథిలా మైదానంతో ఆలయ పరిసరాలన్నీ రామనామ స్మరణతో మార్మోగాయి. కళ్యాణోత్సవంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టీస్ పీఎస్ నరసింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్ రామయ్య కల్యాణాన్ని వీక్షించారు. కల్యాణ వేడుక సందర్భంగా మిథిలా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టాభిషేక కార్యక్రమం జరుగను న్నది. కళ్యాణోత్సవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మంత్రి కొండా సురేఖ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దంపతులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు హాజరయ్యారు. అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ పి.ఎస్. నర్సింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్ కళ్యాణంలో పాల్గొన్నారు. రామయ్య కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# బిజెపి విజయాన్ని ఆపలేరు

(మొదటిపేజీ తరువాయి)

అయ్యారు. త్రిపురలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడారు' ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ లూట్ ఈస్ట్ పాలసీ అమలు చేసింది. మేం వచ్చి దానిని యాక్ట్ ఈస్ట్ పాలసీగా మార్చాం. కాంగ్రెస్ అధికారంలో ఉంటే త్రిపురలో సెల్‌ఫోన్ బిల్లు నెలకు ఒక్కొక్కరికి రూ.5వేల దాకా వచ్చేది. గతంలో ఇక్కడ మొబైల్ టవర్లు పనిచేసేవి కావు. ప్రస్తుతం మేమిక్కడ 5జీ కనెక్టివిటీ కోసం పనులు చేపట్టాం అని వివరించారు. మా ప్రభుత్వ చర్యల వల్ల ఇక్కడ మొబైల్ బిల్లు నెలకు రూ.500కు తగ్గింది. ఇదే కాంగ్రెస్ ఉంటే నెలకు రూ.5వేల రూపాయల బిల్లు వచ్చేది. ఈశాన్య రాష్ట్రాలను అవినీతికి హబ్‌గా కాంగ్రెస్ మార్చింది. త్రిపుర భవిష్యత్తును కమ్యూనిస్టులు పూర్తిగా పాడు చేశారు'అని మోదీ మండి పడ్డారు. కాంగ్రెస్ అనుసరించే 'లూట్ ఈస్ట్ పాలసీ'లో లూట్.. దోపిడీ ఉందని సెటైర్లు వేశారు. తమది యాక్ట్ ఈస్ట్ పాలసీ అని, చెప్పింది చేస్తాం అని ప్రధాని మోదీ వివరించారు. గతంలో త్రిపురలో మొబైల్ టవర్స్ సరిగా పనిచేసేవి కాదని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో 5జీ నెట్‌వర్క్ చక్కగా వస్తుందని వివరించారు. నాణ్యమైన నెట్ వర్క్ అందిస్తూ.. నెలకు మొబైల్ బిల్ అందుబాటులో అందజేస్తున్నామని తెలిపారు. ఎంత నెట్ వాడినప్పటికీ నెలకు రూ.400 నుంచి రూ.500 వరకు బిల్ వస్తుందని వివరించారు. ఇలాంటి ఉత్తమ నెట్ మీకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఛార్జీ చేసేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈశాన్య రాష్ట్రాలను అవినీతి మయం చేసిందని ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ పాటు పడలేదని విమర్శించారు. తర్వాత కమ్యూనిస్టులు మరింత నాశనం చేశారని మండిపడ్డారు.




దర్శిలో జరిగిన జయహో బీ.సి సభలో పాల్గొన్న దర్శి శాసనసభ అభ్యర్థి డా.గొట్టిపాటి లక్ష్మి, జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు మరియు ఈ కార్యక్రమం లో రాష్ట్ర బి.సి. నాయకులు, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




శ్రీరామ నవమి సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గం కొమరోలు రోడ్‌లో సీతా మహాలక్ష్మి కల్యాణ మండపంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం జరిపించిన ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి వారి సతీమణి చందన మరియు గిద్దలూరు శాసనసభ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి వారి సతీమణి పుష్పలీల పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డా.జె.వి.నారాయణ, కుప్పా రంగసాయి మరియు తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియకు
# సర్వం సన్నద్ధం

**❍ ఈ నెల 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ❍ ఆర్వో కార్యాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు ❍ రాజకీయ పార్టీలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాం ❍ పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఆర్వోలకు మూడురౌండ్ల ప్రత్యేక శిక్షణ ❍ ఎన్నికల సిబ్బందికి నాణ్యమైన శిక్షణ ఇస్తున్నాం ❍ మీడియా సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు**




**విజయవాడ, ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**విజయవాడ లోక్‌సభ స్థానం తో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికలకు ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరణ పక్రియ జరగనుందని.. నామినేషన్, అఫిడవిట్ల సమర్పణలో జాగ్రత్త వహించాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. ఈ మేరకు కలెక్టరేట్ లోని తమ ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నామినేషన్ల సమర్పణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. లోక్‌సభ స్థానానికి సంబంధించిన ఫారం 2ఏ నామినేషన్ పేపర్, శాసనసభ స్థానానికి సంబంధించిన ఫారం 2బీ నామినేషన్ పేపర్‌లోని ప్రతి భాగం గురించి క్షుణ్నంగా వివరించా రు. పేరు రాయడంలోనూ, ఫొటోల సమర్పణకు సూచనలు చేశారు. ప్రభుత్వ సెలవు దినాల్లో మినహా మిగిలిన అన్ని రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆయా ఆర్వోల కార్యాలయాల్లోనూ, పార్లమెంటు స్థానానికి సంబంధించి కలెక్టరేట్‌లోని ఆర్వో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించ నున్నట్లు వివరించారు. అభ్యర్థితో కలుపుకొని మొత్తం అయిదుగురికి మాత్రమే ఆర్వో ఛాంబర్‌లోకి అనుమతి ఉంటుందన్నారు. ఈ నెల 26న నామినేషన్ల స్క్రుటినీ జరుగుతుందని.. నామినేషన్ల ఉపసంహ రణకు ఈ నెల 29 వరకు గడువు ఉందని.. ఆ తర్వాత పోటీలో నిలిచిన అభ్యర్థులను ఫారం-7ఏ ద్వారా ప్రకటించ నున్నట్లు వివరిం చారు. జాతీయ, రాష్ట్రీయ గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీ లు, ఇతరులను పరిగణనలోకి తీసుకొని తెలుగు అక్షర క్రమంతో బ్యాలెట్‌లో అభ్యర్థుల పేర్లను ఉంచనున్నట్లు తెలిపారు. పార్లమెంటరీ నియోజకవర్గానికి పోటీచేసే అభ్యర్థి రూ.25 వేలు, అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీచేసే అభ్యర్థి రూ.10 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందని.. అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారైతే 50 శాతం మేర సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సరైన విధంగా నామినేషన్ పత్రాలు సమర్పించడంతో పాటు ఫారం 26 అఫిడవిట్ కూడా చాలా కీలకమని.. దీని సమర్పణలో జాగ్రత్త వహించాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. పాన్ వివరాలు, ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు స్థితి, పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, నేరారోపణ కేసులు, చర, స్థిరాస్తుల తదితర వివరాలను పొందుపరచాల్సి ఉంటుందని తెలిపా రు. లోక్‌సభకు పోటీచేసే అభ్యర్థి రూ. 95 లక్షలు, శాసనసభకు పోటీచేసే అభ్యర్థి రూ. 40 లక్షల వరకు వ్యయం చేసేందుకు అనుమతి ఉందని.. నామినేషన్ దగ్గరి నుంచి వ్యయ నమోదు జరుగుతుందని వివరించా రు. అభ్యర్థి నిర్వహించాల్సిన రోజువారీ ఖాతాలు, నగదు రిజిస్టర్, బ్యాంకు లావాదేవీల రిజిస్టర్‌ను నామినేష న్ సమయంలో అభ్యర్థికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 30వ తేదీ నుంచి మే 11 వరకు మూడు సందర్భాల్లో ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రముఖ వార్తా పత్రికలు, ఛానల్‌లో క్రిమినల్ యాంటిసిడెంట్స్‌ను పబ్లిష్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ డిల్లీరావు వివరించారు. సమావేశంలో నామినేషన్ల పక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్నంగా వివరించడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.



బుధవారం ఉదయం తిరుమలలో అఖిలాండ కోటి బ్రహ్మాండనాయక శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి.



## టిడిపితోనే యాదవుల
# సంక్షేమం సాధ్యం

**- కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు**

**గన్నవరం,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే యాదవులకు మేలు జరిగిందని గన్నవరం నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. విజయవాడలో మండలంలోని ఎం.కన్వెన్షన్ సెంటర్‌లో బీసీ నాయకులు బచ్చుల బోసుబాబు, సర్నాల బాలాజీ ఆధ్వర్యంలో యాదవ సంఘీయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి టిడిపి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా చేతి వృత్తుల వారికి ఆదరణ పథకం ద్వారా వృత్తి పరికరాల అందించిందని గుర్తు చేశారు. అలాగే ఎంతో మంది యాదవ సామాజికవర్గ సోదరులను రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పటినించి రాష్ట్రంలోయాదవులు టీడీపీకి అండగా వున్నారని అదే రీతిగా రానున్న ఎన్నికల్లో యాదవ సంఘీయులు అందరూ తెలుగుదేశం పార్టీ కుటమి అభ్యర్థులకు ఓట్లువేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. గన్నవరంలో తనకు అవకాశం ఇవ్వాలని యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాచుల బోసు, ఉలాస శివ, తుపాకుల శివాలిలా, బిమ్మసాని అరుణ, బొప్పన హరికృష్ణ, గుడవల్లి నరసయ్య, కాటూరు శుబ్రమణ్యం, అంగిరేకుల గంగా, అంగిరేకుల మాధవ, కొంగనా రవి, గోగం శ్రీను, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, రాయుడు, పాల్గొన్నారు.

## క్రైస్తవుల సమస్యలను
# పరిష్కరిస్తా

**-ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్**



**విజయవాడ,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక)**నియోజవర్గంలోని క్రైస్తవులకు అండగా నిలబడి వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటానని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. ప్రచారంలో భాగంగా బెదేస్తా ఫుల్ గాస్పో మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన ఆదరణ కూడికకు సుజనా చౌదరితోపాటు ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ హాజరయ్యారు. పాస్టర్ అప్పికట్ల జవహర్ క్రీస్తు సందేశాన్ని బోధించారు. సుజనా చౌదరి, కేశినేని శివనాద్ విజయాన్ని కాంక్షిస్తూ పాస్టర్ కాటూరి మోజెస్ ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. తాము అధికారంలోకి రాగానే క్రైస్తవుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని, వారి పట్ల ఎన్డీఏ కూటమికి చిత్తశుద్ధి ఉందని సుజనా చౌదరి చెప్పారు. నియోజకవర్గ క్రైస్తవులందరూ తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మైనారిటీ కార్పొరేషన్ విభజించి క్రిస్టియన్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని కేశినేని శివనాద్ చిన్ని చెప్పారు. చర్చిల నిర్మాణానికి సహకరించి పాస్టర్లు గౌరవ వేతనం పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అట్టడుగు వర్గాల వారికి అభివృద్ధి సంక్షేమం అందించేలా కృషి చేస్తామని, ఎంపీగా తనను ఎమ్మెల్యేగా సుజనా చౌదరిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## వాడవాడలా సీతారాముల
# కళ్యాణం వేడుకలు

**శ్రీనాగసాయిబాబా మందిరంలో సీతారాముల కళ్యాణ వేడుకలు**



**గవర్నర్పేట, ఏప్రిల్ 17(ఆంధ్రపత్రిక):**శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నగరంలోని రామమందిరాల్లో మర్యాద పురుసోత్తముడైన శ్రీరాముని పూజించేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.43 గంటల మధ్య కాలంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లెనిన్ సెంటర్లోని ఓం శ్రీషిర్డి నాగసాయి బాబా-నాగమనసాదేవి మందిరంలో చిన్న పీటవేసి పసుపు చామంతి పూలు పరిచి, లక్షలాది పూలతో రామదర్బార్ పటాన్ని ప్రతిష్టించారు. భక్తులు శ్రీసీతారాములకు పసుపు వస్త్రాలు సమర్పించారు. శ్రీరాముడికి పంచామృతం, కుంకుమపూవు, పాలు, గంగాజలంతో అభిషేకం, భక్తిశ్రద్ధలతో కళ్యాణం నిర్వహించారు. రామచరిత మానస్, శ్రీరామ రక్షా స్తో త్రాన్ని పఠించారు.మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో శ్రీరామునికి ఇష్టమైన వడపప్పు, పానకం నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.

# అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**కేశినేని శివనాథ్‌ను కలిసిన ఇంటలెక్చువల్ ఫోరం కమిటీ సభ్యులు**



**విజయవాడ,ఏప్రిల్ 17 (ఆంధ్రపత్రిక):**జగన్ పాలనలో తిరోగమనం గమనం పెట్టిన అభివృద్ధి... తిరిగి పురోగమన వైపు పయనించాలంటే చంద్రబాబుతోనే సాధ్యం ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు విజయవాడ పశ్చిమ ఇంటలెక్చువల్ ఫోరం కమిటీ వారు కృషి చేయాలని టిడిపి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురు నానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో శ్రీరామనవమి సందర్భంగా కేశినేని శివనాథ్‌ను విజయవాడ పశ్చిమ ఇంటలెక్చువల్ ఫోరం కమిటీ వారు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శివనాథ్ ను సత్కరించారు. ఈ సందర్భంగా కాసేపు ప్రస్తుత రాజకీయాలపై వీరితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కొణిజేటి రమేష్, రామపిళ్ళ శ్రీనివాస్, సముద్రాల ప్రసాద్, కామందుల నరసింహారావు, గూడాల శ్రీనివాస్, పిళ్ల విజయ్ కుమార్, పీతా బుజ్జి, లింగిపల్లి రామకృష్ణ, షేక్ తాజుద్దీన్ పాల్గొన్నారు.

## నందిగామ ప్రజలు మార్పు
# కోరుకుంటున్నారు




**టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివ నాథ్ (చిన్ని)**
**వైసిపి వీడి టిడిపిలో చేరిన నన్నపనేని సాంబశివరావు**
**నన్నపనేనికి మద్దతుకి నిలిచిన వై.సి.పి కార్యకర్తలు**

**కంచికచర్ల,ఏప్రిల్17(ఆంధ్రపత్రిక):**రాష్ట్ర ప్రజలతో పాటు, నందిగామ ప్రజలు మార్పు కోరుకుంటు న్నారు. అందుకే వై.సి.పి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ వీడి తెలుగు దేశం పార్టీలో చేరుతున్నారు. నందిగామలో పది రోజుల నుంచి వై.సి.పి నుంచి తెలుగు దేశం పార్టీలోకి వలసలు ఊపందుకున్నాయని టిడిపి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం పార్టీ కార్యాలయంలో వై.సి.పి నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేశినేని శివనాథ్, నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి సౌమ్య ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ వై.సి.పి నాయకుడు నన్నపనేని సాంబశివరావు తన అనుచరులతో పెద్ద సంఖ్యలో చేరారు. వీరికి కేశినేని శివనాథ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వా నించారు. సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడే కొద్ది జగన్ కుయుక్తులు పన్నుతున్నాడు. చాలా జాగ్రత్త ఉండాలన్నరు.. రాష్ట్రంలో ఎన్డీయే హావా మొదలైందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుంది. వంద శాతం చంద్రబాబు ముఖ్య మంత్రి అవుతారని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ జగన్ పాలన నుంచి విముక్తి పొందాలని కోరుకుంటున్నారనీ చెప్పారు. ఇక ఈనెల 19వ తేదీ ఉదయం విజయవాడలో తను నామినేషన్ వేయబోతున్నట్లు చెప్పారు, అలాగే తంగి రాల సౌమ్య నామినేషన్ 22వ తేది వేస్తారని వెల్లడించారు. నామినేషన్స్ కార్యక్రమాలను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు శ్రీనివాసరావు, కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, టౌన్ పార్టీ అధ్యక్షులు వెంకట్రావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు నాయుడు సతీష్, టి.డి. పి, బి.జె.పి., జనసెన నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com